GOLKONDA PATRIKA
Hyderabad (Dn.)

సంపుటి 9 ... సంచిక 224
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... బుధవారం
12—9—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 RegH45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

విద్యావంతులలో నిరుద్యోగ నివారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: దేశంలోని విద్యావంతులైన నిరుద్యోగుల కొరకు వ్యవసాయ పారిశ్రామిక కాలనీలను ఏర్పాటు చేయాలని మాజీ కార్మిక మంత్రి శ్రీ వి- వి- గిరి నేడిక్కడొక సమావేశంలో ప్రసంగిస్తూ సూచించారు- ఆ కాలనీలకు విద్యావంతులైన యువకులు ఆకర్షించ బడేటట్లు చక్కని సౌకర్యాలు అక్కడ కల్పించ బడాలని ఆయనన్నారు- అట్టి చోట్ల పనిచేసిన వారికే డిగ్రీల నివ్వాలన్నారు-

కార్మిక వివాదానికి రాజీ ప్రతిపాదన: సమ్మె జరుగకపోవచ్చు

కొత్తబొంబాయిరాష్ట్రంలో ఆరు డివిజన్ల ఏర్పాటు

ఔ'బాద్, నాగపూర్, రాజకోట, పూనా, అహ్మదాబాద్, బొంబాయిలు కేంద్రాలుగా

బొంబాయి, సెప్టెం 11

ఏర్పడనున్న నూతన ద్విభాషా బొంబాయి రాష్ట్రంలో నాగపూర్, ఔరంగాబాద్, రాజకోట, అహ్మదాబాద్, పూనా, బొంబాయిలు కేంద్రాలుగా ఆరు డివిజనులుంటాయి. పోలీసు, విద్య, సహకారం, పబ్లిక్ వర్క్సు మున్నగు అన్నిశాఖలకూ రెవెన్యూ డివిజన్ల రీతిలో డివిజనల్ కేంద్రాలుంటాయి.

నూతనరాష్ట్ర సెక్రటేరియట్‌లో 11 శాఖలుంటాయి- కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు 97 గురు యివ్వబడున్నారు- వీరసంఖ్య నూతన రాష్ట్రంలో 131 అవుతుంది- కొన్ని కేంద్రకార్యాలయాల్ని నాగపూర్‌లో నెలకొల్పి అక్కడి వసతి సౌకర్యాల్ని వినియోగించుకొనవలసిందిగా కేంద్రప్రభుత్వం కోరబడగలదు- పూనాలో ఉన్న కార్యాలయాలు అక్కడే ఉండగలవు- ప్రస్తుత బొంబాయి చీఫ్ సెక్రటరీ శ్రీ భన్సాలీ, ఐ-జి-పి- శ్రీ సుదస్నా అనే స్థానాలలో ఉంటారు.

నేడు సెక్రటేరియట్‌లో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీదేశాయి అధ్యక్షతలో జరిగిన అంతర రాష్ట్రీయమంత్రుల కమిటీ సమావేశంలో పైనిర్ణయాలు గైకొనబడినవి.

ఈ సమావేశంలో బొంబాయి మంత్రులు చవన్, కీరే, జీవరాజ్ మెహతా, షా, హైద్రాబాద్ మంత్రులు నిందూ, వినాయకరావు, మధ్యప్రదేశ్ మంత్రులు గుప్త, దేశ్‌ముఖ్, కన్నంవార్, సౌరాష్ట్ర ముఖ్యమంత్రి పరిఖ్, కచ్ చీఫ్ కమిషనర్ ఘాటె, ఆయారాష్ట్రాల ప్రధానోద్యోగులు పాల్గొన్నారు- తిరిగి 26,27 తేదీలలో కమిటీ సమావేశమౌతుంది.

ఔరంగాబాద్ డివిజన్‌లో బీడు మరాట్వాడా జిల్లాలేగాక, తూర్పు ఖాందేశ్ జిల్లాకూడ చేరి వుంటుంది.

రైల్వే ప్రమాదం దర్యాప్తు

వారంరోజులలో పూర్తిఅయ్యే వైనం

హైద్రాబాదు, సెప్టెం 11

గత సెప్టెంబర్ 1వ తేదీ రాత్రి జరిగిన రైలుప్రమాదం వలన అవరోధం కలిగిన సికింద్రాబాద్- డ్రోణాచలం సెక్షన్‌లోతూర్పు ప్రయాణంవచ్చే గురువారంనుండి పునరారంభం అవుతుందని రైల్వే వర్గాల ద్వారా తెలుస్తున్నది.

రైల్వే ఇంజనీరింగ్ ఉద్యోగులు, 500మంది కార్మికులు గత వారం రోజులుగా అక్కడి బ్రిడ్జిని బాగు చేయడానికి పనిచేస్తున్నది.

సెంట్రల్ రైల్వేల ప్రభుత్వఇన్స్‌పెక్టర్ శ్రీ కె. ఆర్. నూరెబహుబాబ్‌నగరంలో జరుపుతున్న దర్యాప్తు ఒక వారంరోజులలోపూర్తి అవుతుందని తెలుస్తున్నది. ఆయన రేపు సాయంత్రం సికింద్రాబాదు వచ్చి నివేదికను పూర్తిచేసి భారత ప్రభుత్వానికి సమర్పించగలరని భావించబడుతున్నది.

రైల్వే బ్రిడ్జి చాల మంచి స్థితిలో ఉండెననీ, ప్రమాదం జరిగే ముందు దానికి ఎట్టి గండీ పడలేదని దర్యాప్తువలన తేలినట్లు తెలుస్తున్నది-

ఈ ప్రమాదంలో 121 మంది ప్రయాణీకులు చనిపోవడం 34 మంది గాయపడటం పాఠకులకు విదితమే.

పాకిస్తాన్‌లో భీమా కంపెనీలు

ఇండియా కంపెనీలకు యిచ్చిన హక్కు ఉపసంహరణ

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఇండియా భీమా కంపెనీలు పాకిస్తాన్‌లో పనిచేసే హక్కును పాకిస్తాన్ ప్రభుత్వం ఉపసంహరించుకొన్నది. ఇండియాలో జీవితభీమాను జాతీయం చేయడం వలన పాకిస్తాన్ భీమా కంపెనీలు ఇండియాలో తమ పనిని సాగించలేవు అని మాత్రమే దీనికి కారణం తెలుపబడింది.

భారత జీవితభీమా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పటేల్ ఈ విషయాన్ని నేడు విలేఖరులకు చెప్పారు-

భారత జీవిత భీమా కార్పొరేషన్ ఇప్పుడు పాకిస్తాన్‌లో రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసిందనీ, బాగు అక్కడ వ్యాపారాన్ని సాగించడానికి అనుమతించ బడగలరనే తాను విశ్వసిస్తున్నానని ఆయనన్నారు.

భారత భీమా వ్యాపారాన్ని 80కోట్ల వరకూ విదేశాలలో నిర్వహించడానికి ప్రభుత్వం కార్పొరేషన్‌కు అనుమతిచ్చినదని, ముఖ్యముగా బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా, సిలోన్, మలయా, ఫీజీ దీవులు, బర్మా, పాకిస్తాన్‌లలో ఈ వ్యాపారం సాగించ బడునని ఆయనన్నారు- అయితే బర్మా, సిలోన్, పాకిస్తాన్‌లలో వ్యాపారం మందగిస్తున్నదని ఆయనన్నారు.

27,000 వరకుగల కార్పొరేషన్ ఉద్యోగులకు నిర్ణయించబడిన వేతనాలు సమంజసమైనవిగా ఉంటాయని ఆయనన్నారు- ఈ నూతన వేతనాల స్థాయివలన ఉద్యోగుల జీతాలబిల్లు నెలకు ఒకలక్షవరకు పెరగగలదని ఆయనన్నారు.

భావించబడుతున్నది.

సందిగ్ధావస్థలోపడిన కార్మికసంఘాలు

పరిస్థితి పరిశీలన: నేడే వివిధ కార్మికసంఘాల సమావేశం

హైదరాబాద్, సెప్టెం 11

సెప్టెంబర్ 17వ తేదీ నుండి సమ్మె చేయ తలపెట్టిన ఎలక్ట్రిసిటీ, మునిసిపల్ కార్పొరేషన్, వాటర్ వర్క్సు మున్నగు రాష్ట్రంలోని వివిధ సంస్థలలో కార్మికులకు, అధికారులకు మధ్యగల పారిశ్రామిక వివాదం కన్సీలియేషన్‌కు నివేదించబడింది. ప్రభుత్వ ఈ రాజీ ప్రతిపాదన వలన సమ్మె జరగకపోవచ్చునని భావించ బడుతున్నది.

పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద ఈ కన్సీలియేషన్ చర్చలలో పాల్గొనడానికి తమ ప్రతినిధుల్ని పంపించ వలసిందిగా వివిధ కార్మిక సంఘాలకు లేఖలు పంపించ బడినవి- సెప్టెంబర్ 17వ తేదీ ఉదయం 11-30 గంటలకు కన్సీలియేషన్ ఆఫీసర్ కార్యాలయంలో ఈ చర్చలు జరుగుతాయి.

పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం ఒక వివాదం కన్సీలియేషన్‌కు నివేదించబడిన తర్వాత జరిగిన సమ్మె అక్రమమని ప్రకటించ బడుతుంది.

అందువలన ఈ సమ్మెను సంకల్పించిన వివిధ కార్మిక సంఘాలివ్వుడు చాల సంగ్ధిదావస్థలో పడినవి. అసలు సమ్మె ప్రారంభం కాకపోవచ్చు నని భావించ బడుతున్నది.

ఈ పరిస్థితుల్ని పరిశీలించడానికి ఎ. హెచ్. జి. యు. కి సెక్రటేరియట్, తదితర కార్మిక సంఘాల కార్యవర్గాలు రేపు సమావేశ మవుతున్నాయి.

ఎ. హెచ్. జి. యు. సి. కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ఒకప్రకటనలో ఈ వివాదాన్ని కన్సీలియేషన్‌కు నివేదించాలనే నిర్ణయం ప్రజల్ని మూర్ఖత్వానికి పెట్టడానికే ఉద్దేశించ బడిందన్నారు. ప్రభుత్వ ప్రతినిధులు కార్మికుల అభ్యర్థనల్ని పరిష్కరించాలనే దృక్పథంతో చర్చలలో పాల్గొంటే తప్ప ఈ కన్సీలియేషన్ కార్యక్రమం వృథా కావచ్చు నని ఆయనన్నారు. "ముఖ్యమంత్రి ప్రకటన, ప్రభుత్వ పత్రికా ప్రకటన ప్రాతిపదికపై కన్సీలియేషన్ ఆఫీసర్ వ్యవహరిస్తాడని తెలుస్తున్నది- అందువలన ఈ కార్యక్రమం అర్థరహితం" అని ఆయనన్నారు.

ఈజిప్టు ప్రభుత్వ రాయబార సంఘం

భారత ప్రభుత్వానికి ఆహ్వానం

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఈజిప్టు ప్రభుత్వం నంకల్పించిన రాయబార సంఘంలో చేరవలసిందిగా భారతప్రభుత్వానికి ఆహ్వానం వచ్చింది.

దీనికి ఈజిప్టు ప్రభుత్వం పంపిన మెమోరాండంను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది- ఈ త్వరలో ఈ విషయమై నిర్ణయం గైకొనబడుతుంది.

అంతర్జాతీయ సమస్యల శాంతియుత పరిష్కారానికి దోహదం చేయాలనే భారత ప్రభుత్వ విధానంలో మార్పులేదని తెలుస్తున్నది- ఈ విధానం దృష్ట్యా ప్రభుత్వంఆనంఘంలో చేరవచ్చును.

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదంకూడ

ఈ బిల్లు చాలముఖ్యమైనదని పంత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

రాజ్యసభ నేడు రాజ్యాంగ (ఏడవ సవరణ) బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినది. 1956 నవంబర్ 1వ తేదీన నూతన రాష్ట్రాలు ఏర్పడేటట్లు ఈ బిల్లు రాజ్యాంగాన్ని సవరిస్తుంది. లోకసభలోగడనే ఆమోదించిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపించ బడుతుంది.

హోం మంత్రి శ్రీ పంత్ ప్రసంగిస్తూ పార్లమెంటు సాధించినవాటిలో ఈ బిల్లు చాల ముఖ్యమైన దన్నారు. ఈ బిల్లు ఐక్యతకు చాలతోడ్పడు తుందన్నారు.

రాష్ట్రాల పునర్విభజనాలో ఎదురయ్యే అనేక యిబ్బందుల్ని ఇదు ప్రదంగా పరిష్కరించడం ఎంతో సంతోషించ దగిన విషయమని ఆయనన్నారు.

ఈ బిల్లుపై నేడు జరిగిన చర్చలో పలువురు సభ్యులు కొన్ని రాష్ట్రాలకు ఒకే గవర్నరు నియమించబడడానికి అవకాశమిచ్చే అంశాన్ని విమర్శించారు- రాష్ట్రాల స్వయం నిర్ణయాధికారానికి ఈచర్య అవరోధమని వారు పేర్కొన్నారు.

వచ్చేజనరల్ ఎన్నికలతోబాటు ఆంధ్రలోకూడ ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టు సభ్యులు వాదించారు- ఈబిల్లుప్రకారం వచ్చేవిడు ఆంధ్ర ప్రదేశ్‌లోని తెలంగాణలోమాత్రమే ఎన్నికలు జరుగుతాయి.

బిల్లు వివిధక్లాజుల్ని పూర్తిచేయడానికి సభలో అరుసార్లు ఓటింగ్ తీసుకోబడింది- వివిధ రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాల పరిష్కారానికి సరిహద్దు కమీషన్‌ను నియమించాలనీ ఆంధ్రలో లెజిస్లేటివ్ కౌన్సిల్‌నియమించబడాలనీ కోరే సవరణలు నిరాకరించబడినవి.

డా॥ రాజబహదూర్ గౌడ్ (కమ్యూనిస్టు-హైద్రాబాదు) బిల్లును సమర్థించారు.

హోం వ్యవహారాల మంత్రి శ్రీ దాతార్ చర్చకు సమాధానమిస్తూ రెండు, మూడు రాష్ట్రాలకు ఒకే గవర్నరు ఉండడానికి అవకాశమిచ్చే అంశం ఆయా రాష్ట్రాలు అంగీకరిస్తేనే అమలులోకి వస్తుందన్నారు.

కేంద్ర పాలిత రాష్ట్రాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండడం సరికాదన్నారు. పార్లమెంటు అధీనంలో అవి ఉంటాయన్నారు.

ఆంధ్ర ప్రజలు రెండేళ్ళక్రితమే ఎన్నికలలో పాల్గొన్నందున తిరిగి అక్కడ 1957 లో ఎన్నికలు జరపడం సాధ్యం కాదని అయనన్నారు. ఆంధ్రలో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటుకు ప్రభుత్వం వ్యతిరేకంగా లేదనీ, నూతన ఆంధ్ర రాష్ట్ర శాసన సభ అవిధంగా ప్రతిపాదించ వలసి ఉన్నదనీ ఆయనన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆయారాష్ట్రాలు అభివృద్ధి సంఘాల్ని నియమించవచ్చునని శ్రీ దాతార్ అన్నారు.

హోంమంత్రి శ్రీ పంత్ ప్రసంగిస్తూ భారతదేశంలోని పరిస్థితులనాయానిట్లు సరిహద్దుల్ని క్రమపరచడానికి ఈబిల్లు ఉద్దేశించబడిందన్నారు- ఇది అందరి అభిమతాల్ని తీర్చగలదన్నారు.

పాకిస్తాన్‌లో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి ప్రయత్నం

రిపబ్లికన్ పార్టీ, అవామీ లీగ్‌ల మధ్య ఒప్పందం: ఖాన్ సాహెబ్ ప్రకటన

సుహ్రావర్దీతో చర్చలు

కరాచీ, సెప్టెం 11

అవామీలీగ్ నాయకుడు శ్రీ హెచ్.ఎస్- సుహ్రావర్దీ నాయకత్వంలో కేంద్రంలో మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు రిపబ్లికన్ పార్టీ, అవామీ లీగ్‌లు నిర్ణయించినవని నేటి సాయంత్రము యిక్కడ రిపబ్లికన్ పార్టీ నాయకుడయిన పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి డా॥ ఖాన్‌సాహెబ్ వెల్లడించారు.

ఈమిశ్రమ మంత్రివర్గం నిర్మిలం ధంగా జరుగుతుందని ఆయనన్నారు.

మంత్రివర్గసభ్యుల నిర్ణయం నేటి సాయంత్రమే జరుగుతుందని కూడా డా॥ ఖాన్‌సాహెబ్ వెల్లడించారు.

చర్చలు జరపడానికి ఖాన్‌సాహెబ్‌కు అధికారం

పాకిస్తాన్ రిపబ్లికన్ పార్టీ నేడు సమావేశమైనప్పుడు కేంద్రంలో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే విషయమై శ్రీ సుహ్రావర్దీతో రాయబారాలు జరిపే నిమిత్తం డా॥ఖాన్ సాహెబ్‌కు అధికారమిచ్చింది- ఆయనను నాయకునిగా ఎన్నుకొన్నది కూడా.

రేపుఉదయం ప్రమాణస్వీకారం చేయనున్న అవామీలీగ్-రిపబ్లికన్ పార్టీ మంత్రివర్గ నిర్మాణానికి ఏర్పాట్లన్నీపూర్తయినవియనైటెడ్ ఫ్రంట్ సభ్యులు రిపబ్లికన్ పార్టీతో కలిసి మిశ్రమ మంత్రివర్గాన్ని నెలకొల్పాలని సూచిస్తున్నారు.

"డాన్"పత్రిక కథనంప్రకారం పశ్చిమపాకిస్తాన్ గవర్నర్ కేంద్ర మంత్రి అవుతారు- ప్రస్తుత ఆర్థిక మంత్రి గవర్నరు అవుతారు.

డా॥ ఖాన్‌సాహెబ్, సుహ్రావర్దీ కలిసి మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం విషయమై యింకనూ చర్చలు జరపవలసి ఉన్నదని తెలుస్తున్నది-

ముస్లింలీగ్ అభ్యర్థన

ముస్లింలీగ్ కార్యవర్గం నేడు సమావేశమై లీగ్‌టికెట్‌పై ఎన్నికైయిన్నుడు వేరు పార్టీలో చేరినవారు తమ స్థానాలకు రాజీనామా యివ్వాలని కోరింది-

వనపర్తిలో పంచవర్ష ప్రణాళిక సప్తాహోత్సవా

వనపర్తి, సెప్టెం 11

వనపర్తి పట్టణంలో పంచవర్ష ప్రణాళిక సప్తాహోత్సవాలు సెప్టెంబరు 3వ తేదీనుంచి ఆరంభమైనాయి- సప్తాహ కార్యక్రమాలకుస్థానిక ఉన్నత పాఠశాల కేంద్రమయింది.

తెల్లవారు జామున 5 గంటలకు ప్రభాతభేరి జరిగింది. ఇందులో స్థానిక పాఠశాలల విద్యార్థులంతా పాల్గొన్నారు. ఉదయం 8 గంటల నుంది 9 గంటలవరకు రంగురంగుల దుస్తులు ధరించిన బాలబాలికలుని నాచాలు చేస్తూ పట్టణంచుట్టూ ఊరేగింపు తీశారు.

సాయంత్రం 5 గంటలు మొదలు 7 గంటలవరకు పట్టణ మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ వి. నారాయణరెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఆర్-టి-డి- డిపో ఫోర్మన్ శ్రీ కిషన్‌రావు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ శ్రీ రామచంద్రన్, స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ ఎం. శరగోపాచార్యులు, పి-డబ్ల్యు-డి-కి చెందిన శ్రీ జలీల్ తదితరులుపంచవర్ష ప్రణాళికయొక్క వివిధ లక్ష్యాలను గురించి ఈసభలో మాట్లాడారు.

సెప్టెంబర్ 4వ తేదీన పంచవర్ష ప్రణాళికపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో స్థానిక పాఠశాలల విద్యార్థులందరూ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలావరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ-జె-సోమనుందరంగారు విర్పాటుచేసిన ప్రదర్శనాశాల సెప్టెంబర్ 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాసన్ ప్రారంభోత్సవం చేశారు. ప్రణాళిక సప్తాహానందర్భంలో, జరిగిన ఉత్తమమైన కార్యక్రమాలలో ఈ ప్రదర్శనం ఒకటి- రోడ్డు రవాణాశాఖ, వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ, ప్రజారోగ్యశాఖ తదితర ప్రభుత్వశాఖలు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నాయి- గత అయిదు సంవత్సరాలలో ఆయా ప్రభుత్వ శాఖలుసాధించిన అభివృద్ధిని తెలియచేసే చిత్రపటాలు ఇందులో ప్రదర్శించబడినాయి. ఈ ప్రదర్శనశాల సెప్టెంబరు 9వతేదీవరకు సాయంత్రం 4 గంటలనుంది 8 గంటలవరకు తెరిచి ఉంచబడింది.

సెప్టెంబర్ 6వ తేదీన ఉదయం 8 గంటలనుంది మధ్యాహ్నం 12 గంటల వరకు హనిజన వాడలో జరిగిన శ్రమదానంలో స్థానిక విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు వనపర్తి దగ్గర వున్న పిట్యాల గ్రామములో ఒక అప్రోచ్ రోడ్డు వేశారు, సాయంత్రం 7 గంటలకు బహిరంగసభ జరిగింది- సమాచార పౌర సంబంధముల శాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, తూనికలు, కొలమానములశాఖ ఇన స్పెక్టర్ శ్రీ లక్ష్మణరావు పంచవర్ష ప్రణాళిక విజయాలను గురించి మాట్లాడినారు. వనపర్తి తహశీల్దారు శ్రీ కె- నరసింహారావు సభకు అధ్యక్షత వహించినారు-

సెప్టెంబర్ 6వ తేదీనుంచి 9వ తేదీవరకు స్థానిక ఉన్నత పాఠశాల వారిచే ఏర్పాటుచేయబడ్డసాంస్కృతిక కార్యక్రమాలు ఈఉత్సవ కార్యక్రమాల్లోముఖ్యంగాపేర్కొనదగినవిఈకార్యక్రమాల్లో ప్రముఖకవులు, విద్యావేత్తలు పాల్గొన్నారు- సెప్టెంబర్ 6వ తేదీ సగలు 3 గంటలకు శ్రీ లక్ష్మణశాస్త్రిగారు పోతనమహాకవిని గురించి ప్రసంగించారు.

రాయబారులకు నాసర్ నిరాకరించడంవలన

తీవ్రపరిస్థితి ఏర్పడింది

మెంజిస్ కమిటీ కృషి ప్రశంస

ఫ్రెంచి, బ్రిటిష్ మంత్రుల సంయుక్త ప్రకటన

లండన్, సెప్టెం 11

నేడిక్కడ జరిగిన ఫ్రెంచి, బ్రిటిష్ చర్చల అనంతరం విడుదలచేయబడిన సంయుక్త ప్రకటన ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్‌తో విదురాజ్యాల సూయజ్ కమిటీ చాల ఓర్పు, సమర్థతతో చర్చల్ని నిర్వహించినందుకు అభినందించినది.

అయితే లండన్ సమావేశంలోని మెజారిటీ అభిప్రాయ ప్రాతిపదికగా రాయబారాలు జరపడానికిప్రెసిడెంటు నాసర్ నిరాకరించడం చాల తీవ్రపరిస్థితిని కలిగించినదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది. వారు ఈ విషయమై చర్చలుజరిపి భవిష్యత్తులో గైకొననున్న చర్యలపై పూర్తిగా ఏకీభావానికి వచ్చారు.

ఈ ప్రకటనలో బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్, విదేశాంగ మంత్రి సెల్విన్‌లాయిడ్, ఫ్రెంచి ప్రధాని మోలట్, విదేశాంగమంత్రి పినోలు సెప్టెంబర్ 10,11 తేదీలలో సమావేశమైనారని పేర్కొనబడింది.

ఈ సమావేశ ముఖ్యాశయం సూయజ్ కాలువ సమస్య పరిష్కారానికై లండన్‌సమావేశంలోనిమెజారిటీ సభ్యులు ప్రతిపాదించిన నూతన పద్ధతిని పరిశీలించడం.

సూయజ్ వివాదం విర్పడినప్పటి నుండీ ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వాలు బహిరాజ్యాసమితి ఛార్టర్ ప్రకారం వ్యవహరిస్తున్నవని ఆ ప్రకటనలో పేర్కొనబడింది. వెంటనే సూయజ్ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈజిప్టు అందు పాల్గొనక పోయినా సమావేశంలో కాలువను ఉపయోగించే వారిలో 90 శాతి పాల్గొని ఒక పథకాన్ని ఆమోదించారు. ఉభయ దేశాలు ఈవిషయమై సమష్టిగా విభేదాలు లేకుండా పనిచేస్తున్నవి.

మోలట్ సంతృప్తి

ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు తనకు సంతృప్తిని కలిగించినవని ఫ్రెంచి ప్రధాని మోలట్ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో అన్నారు. ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వాలు సంకల్పించిన కొన్ని చర్యల్ని ఇంకనూ పరిశీలించవలసి ఉన్నదని ఆయనన్నారు. కాని ఆ చర్యల్ని ఆయన వివరించలేదు. ఈ నిర్ణయాలు ప్రకటించబడకముందు అమెరికాను కూడ సంప్రతించవలసి ఉన్నదని ఆయనన్నారు.

అన్ని సమస్యల విషయంలోనూ అమెరికా, బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య ఏకీభావం ఉన్నదని మోలట్ అన్నారు.

తదుపరి చర్య

సూయజ్ కాలువ వివాదం విషయమై విశ్వరాజ్య సమితికి నివేదించాలాలేదా ఒక్కటే బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు సంకల్పించిన చర్యా దని అధికారిక బ్రిటిష్‌వర్గాలద్వారా తెలుస్తున్నది. 1888 నాటి కాన్‌స్టాంటినోపిల్ సమావేశాన్ని తిరిగి జరపాలని ఈజిప్టుచేసిన ప్రతిపాదనను బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాధినేతలు పరిశీలించలేదని తెలుస్తున్నది.

పరిస్థితి బాగాలేదు

నాసర్‌తోచర్చలుజరిపిన మెంజిస్ కమిటీ సభ్యుడైన స్వీడన్‌విదేశాంగ మంత్రి ఉండెన్ చర్చలనంతరం పరిస్థితి బాగాలేదనీ తాను చాలా విచారంగా ఉన్నాననీ ఆయనన్నారు.

డల్లెస్ వైఖరి

అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ఫ్రెంచి, బ్రిటిష్ ప్రతినిధులతో చర్చలకు లండన్‌కు రావడం లేదని యిక్కడి అమెరికా రాయబారి ప్రకటించారు.

బ్రిటన్ నుండి ఎగుమతులకు స్వస్తి

ఈజిప్టు ప్రభుత్వ చర్య

కైరో, సెప్టెంబరు 11

బ్రిటన్‌నుండి జరుగుతున్నదిగుమతులన్నిటికీ ఈజిప్టు ప్రభుత్వం నిషేధించినదని ఈజిప్టు వాణిజ్య మంత్రి నేడిక్కడ ప్రకటించారు-

అక్టోబరులో జరుగవలసి యున్న జాతీయ శాసనసభ ఎన్నికలు వాయిదా వేయబడు తాయని తెలుస్తున్నది- సూయజ్ కాలువ సమస్యలో ఈజిప్టు చిక్కు పన్నందున - ఈవాయిదా అని వార్యమని తెలుస్తున్నది-

సిదీపేట కాలేజి

14వ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెం 11

సిద్దిపేట అర్బన్ ప్రభుత్వ సైన్సు కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 14వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

పబ్లిక్ వర్క్సు, కార్మిక శాఖల మంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే కూడ ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని అదేరోజు తిరిగి హైద్రాబాద్‌కు తిరిగివస్తారు.

అలాగుకృష్ణారావు సెప్టెంబర్ 14వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

పబ్లిక్ వర్క్సు, కార్మిక శాఖల మంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే కూడ ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని అదేరోజు తిరిగి హైద్రాబాద్‌కు తిరిగివస్తారు.

ఆక్ట్రాయిపన్ను వ్యతిరేకత

సికింద్రాబాద్ గుమాస్తాల సంఘం తీర్మానం

గత ఆదివారము నాడు సికింద్రాబాద్ గుమాస్తాల సంఘ సర్వ సభ్య సమావేశము సంఘాధ్యక్షులైన శ్రీ శంకర్ల పెంటయ్యగారి అధ్యక్షతనజరిగినది.

హైద్రాబాదు, సికింద్రాబాదు ఉభయ నగర మున్సిపల్ కార్పొరేషన్లు ఒకటవ తేది సెప్టెంబర్ నుండి అమలుపరచుచున్న ఆక్ట్రాయ్ పన్ను మరియు వృత్తిపన్నునుఆదాయ పెంచివదికపై మార్పుచేయట్ల చర్చలు జరుపబడినవి. ఈ చర్చలలో నీ శారాంఘనాథె, బండారు సత్తయ్య మండల హనుమంతరావు, రాందాసు ఆర్యా జ్ఞానుమోటె, శంకర్ రావు మైందర్ కర్, హనుమంతరావు గార్లు పాల్గొనిరి.

సికింద్రాబాదు గుమాస్తాల సంఘ సర్వసభ్యుల సమావేశము హైదరాబాదు, సికింద్రాబాదు ఉభయ మున్సిపల్ కార్పొరేషన్లు కొత్తగా ప్రజలపై వేసిన ఆక్ట్రాయి పన్ను మరియు వృత్తిపన్నునుఆదాయప్రాతిపదికపై మార్చుటంపట్ల తన తీవ్రనిరసనను వ్యక్తపరుస్తూ తీర్మానించింది.

పన్నుల నియామకం పట్ల స్థానిక స్వపరిపాలన సంస్థలకున్న అధికారాలను ధిక్కరించి, రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పైపన్నులను చట్టరీత్యా నిర్బంధంగా ప్రవేశపెట్టిన చర్యలను ఈ సమావేశము ప్రజాస్వామ్యానికే పెన్నుపోటు చర్యగా అభివర్ణించి ఖండించుచున్నది.

నూతనంగా ఎన్నుకోబడిన ఉభయ కార్పొరేషన్ సభ్యులు, కార్పొరేషన్ ముందు ఇతరత్రా ఎన్నోవిధాల చర్యలు కైకొనే వాటిని వొడిలి తొందరపాటుతో ప్రప్రథమంగా సామాన్య ప్రజానీకంపై ఎక్కువ భారం పడే ఈ ఆక్ట్రాయి, ఆదాయం పన్నులను అమలుపరచడానికిగాను ప్రజాభిప్రాయ, ప్రతిధ్వనింపజేసిన సభ్యులమైనా రిటీనికాదని, మెజారిటీగా ఉన్నామనే ధీమాతో నమ్మతించడం పట్ల ఈ సమావేశము నిరసిస్తూ, నెలలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ప్రజలకిచ్చినహామీలను మరచి చేస్తున్నారని కార్పొరేషన్లో మెజారిటీగాఉన్న సభ్యులను హెచ్చరించుచున్నది.

ఆక్ట్రాయిపన్ను మూలాన ప్రజలపై పన్నుల భారం పెరగడమే గాకుండా తీవ్ర లంచగొండితనాన్ని పెంపొందిస్తుందని ఈ సమావేశము యొక్క దృఢాభిప్రాయము.

వృత్తిపన్నును ఆదాయం ప్రాతిపదికపై మార్చి సూరు రూపాయల ఆదాయంగల ప్రతిపౌరుడిపై ఏడాదికి ఆరు రూపాయలు వసూలు చేయ, ఉభయనగరాల కార్పొరేషన్లచర్యలను ఈ సమావేశము నిరసిస్తున్నది.

కాబట్టి ఈ పైపన్నుల చర్యలను ప్రభుత్వం వాపసు తీసుకోవాలెనని ఈ సమావేశము కోరుచున్నది.

శాసనసభ సమావేశమై ఈపన్నులపై పునఃపరిశీలన జరిపేటంతవరకు, కనీసం ఈ దిగువ చర్యలను తక్షణమే తీసుకోవాలెనని ఉభయ కార్పొరేషన్ల అధికారులను ఈ సమావేశము కోరుచున్నది.

(1) ఆక్ట్రాయిపన్ను బడేవస్తువులలో నుండి దిగువ వస్తువులను మినహాయింపు చేయాలి.

1. బియ్యం ఇతర నిత్యం వాడుకునే ఆహార పదార్థాలు.
2. శెక్కరి.
3. పాల డబ్బాలు.
4. వంట దినుసు.
5. బొగ్గు.

(2) ఆదాయం పన్నులో చేయ మార్పు:

1 నూరు రూపాయల ఆదాయ పరిమితినుండి రెండువందల ఆదాయ పరిమితికి పెంచాలి.

ఈ పైకోర్కెలను సాధించేందులకు సికింద్రాబాదు గుమాస్తాల సంఘము తనసాయశక్తులా కృషిచేస్తుంది. ప్రజలెల్లరు తోడ్పడి ఈ మా కృషిని జయప్రదము చేయాలెనని ఈ సమావేశము విజ్ఞప్తి చేయుచున్నది.

అనంతరం కార్యదర్శి శ్రీ నీ శారాంఘనాథెగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది.

పక్షవాతములకు
జానూ జపేంద్ర
పదాలసిన్ స్పెషలిస్టు
నెల్లూరు
జానకి దవాఖాన తెనాలి * కె.బాబ్జి దవాఖాన మద్రాసు-10

దుర్ముఖి సం॥ భాద్రపద శు॥ అష్టమి రా. 6-43 జ్యేష్ఠ బ. 1-46 వర్జ్యంలేదు ఉత్తరభాద్రా రా. 11-22

సమయోచితంగా నడవడి

మేల్కొని వుండవలసినప్పుడు నిద్రపోతే, నిద్రా సమయంలో మేల్కొని వుండక తప్పదు. పగటి వేళ బుద్ధిని, శరీరాన్ని ఉపయోగించనివాడు నిద్రపోయినట్లా, మేల్కొని వున్నట్లా? రాత్రి వేళ పడుకోగానే ఆలోచనలన్నీ కలవర పరుస్తవి. శరీరానికి సుఖ నిద్ర దూరమైపోతుంది. గంటల కొలది ప్రక్కమీద బడి పొర్లాడినను నిద్ర హాయిగా పట్టదు.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1956 సెప్టెంబర్ 12
బుధవారము

నూతన రాష్ట్రాలు

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన బిల్లును లోకసభ మరియు రాజ్యసభ ఆమోదించినవి. రాష్ట్రపతి అంగీకార ముద్రకూడ పడినది. నవంబర్ ఒకటవ తేది నాటికి మన దేశమున క్రొత్త రాష్ట్రాలు యేర్పాటు కాగలవు. ఈ యేర్పాటుకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లునుకూడ లోక సభ ఆమోదించినది. రాజ్యసభ దానిని చర్చించుచున్నది. ఈ వారములో దానికి రాజ్యసభ ఆమోదము కూడ లభించగలదని చెప్పవచ్చును.

ఈ క్రొత్త రాష్ట్రాల యేర్పాటు ఫలితముగా మన దేశమున మొత్తము రాష్ట్రాల సంఖ్య పదునైదు వరకు తగ్గగలదు. భారత దేశమునకు స్వాతంత్ర్యము వచ్చినవెంటనే ఆరు వందల పైచిలుకు స్వదేశ సంస్థానాలను ఒక కఠినమైన సమస్యగా ప్రభుత్వము యెదుర్కొనవలసి వచ్చినది. తరువాత క్రమక్రమముగా ఈ సంస్థానాల విలీనీకరణ యూనియన్ రాష్ట్రాలలో జరిగినది. తత్ఫలితముగా మొత్తము దేశములో ఇరువదిరెండు రాష్ట్రాలు యేర్పడినవి. ప్రస్తుత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితముగా యీసంఖ్య కూడ తగ్గి, పదునైదు రాష్ట్రాలు యేర్పాటు కాగలవు. ఈ రాష్ట్రాలలో బొంబాయి, పంజాబుతప్ప కడమరాష్ట్రాలు అన్నియు ఏకభాషా రాష్ట్రాలే. బొంబాయి, పంజాబులు మాత్రము ద్విభాషా రాష్ట్రాలు.

రాష్ట్రాలు ఏకభాష కలిగినవైనను లేక రెండు భాషలు కలిగినవైనను అల్ప సంఖ్యాకుల సమస్య చాల ముఖ్యమైనదిగా నుండగలదు. ఈ అల్ప సంఖ్యాకుల హక్కులను కాపాడుటకొరకు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘము వారు చేసిన సూచనల కనుగుణముగా అవసరమైన రక్షణలు పార్లమెంటు నిర్వచించినది. అందుచేత అల్ప సంఖ్యాకులు యీ విషయమై ఆందోళన పడవలసిన అవసరము లేదు. వారి యొక్క హక్కులు సక్రమముగా రక్షింపబడ గలవు.

సుమారొక సంవత్సరము నుండి మన దేశములో యీ రాష్ట్రాల నిర్మాణము కొన్ని సందర్భాలలో క్లిష్ట పరిస్థితికి కారణభూతమైనది. కొన్ని సందర్భాలలో దౌర్జన్యచర్యలు కూడ జరిగినవి. బొంబాయి, అహ్మదాబాదు నగరాలలో జరిగిన హింసాత్మక చర్యలు ఇందుకు నిదర్శనము. ఈ చర్యలకు ఉద్రేకాలు, ఆవేశాలు ప్రధాన కారణమైనవి. ఏదైనఒక సమస్యమీద ప్రభుత్వ నిర్ణయమును ప్రజలలో కొన్నివర్గాలు ఆమోదించ లేనప్పుడు, దానిని సరి చేసుకొనుటకై దౌర్జన్య విధానాలను అవలంబించుట సమర్థనీయము కాజాలదు. శాంతియుత పద్ధతుల ద్వారా ప్రజాస్వామిక విధానానికు అనుగుణముగా వ్యవహరించవలసిన కర్తవ్యము ప్రతి భారతీయ పౌరుని మీద కలదని మనము గ్రహించవలసియున్నది. ఇప్పుడు అన్ని నిర్ణయాలు జరిగిపోయినవి. క్రొత్త రాష్ట్రాలు యేర్పాటుకు కావలసిన సన్నాహాలు పూర్తియగుచున్నవి. ఉద్రేకాలు, ఆవేశాలు చాలమట్టుకు అణగిపోయి ప్రశాంతత యేర్పడినది. అందుచేత ఇకముందు ఇటువంటి సంఘటనలు జరుగకుండునట్లుగా ప్రతి భారతీయుడు తన పౌరధర్మము నెరవేర్చవలసి యున్నది. హైద్రాబాదు రాష్ట్రములో కూడ రెండు భిన్నమైన అభిప్రాయాలు తెలంగాణ భవిష్యత్తును గూర్చి ప్రజలలో తీవ్రముగా వ్యాపించి యుండెను. కాని కేంద్ర ప్రభుత్వ నిర్ణయమును ప్రధానమంత్రి శ్రీజవహర్లాల్ నెహ్రూ ప్రకటించిన తరువాత దానిని అన్ని వర్గాలవారు శాంతియుతముగా ఆమోదించుట గమనించదగిన విశేషము. తెలంగాణ ప్రజలు, మిక్కిలి నిగ్రహముతో వ్యవహరించి పౌరధర్మ కర్తవ్య పాలనము నందు బొంబాయి, అహమ్మదాబాదు మొదలైన ప్రాంతాల ప్రజలకు మార్గదర్శకులైనారు. ఈ సందర్భమున తెలంగాణ నాయకులైన శ్రీ కొండా వేంకటరంగారెడ్డి గారు ప్రదర్శించిన ఓర్పు, నిగ్రహము, సమయోచిత ప్రజ్ఞ మరియు కర్తవ్య పాలనా దీక్ష అత్యంత ప్రశంసనీయములు. క్రమశిక్షణ యందు ఇతర రాష్ట్రాల నాయకులకు రంగారెడ్డి గారు మార్గదర్శకులైనారు.

నూతన రాష్ట్రాల బిల్లును మరియు యేర్పాటులను చక్కగా నిర్వహించిన అనుభవజ్ఞులైన రాజనీతివేత్త శ్రీ గోవిందవల్లభ పంత్ గారు. ఆయన యీ వ్యవహారాలలో చూపిన ప్రజ్ఞ మరియు ధీశక్తివలననే అన్నిసమస్యలు మిక్కిలి చక్కగా పరిష్కారమైనవి. ఇందుకు కేంద్రహోం మంత్రి శ్రీగోవిందవల్లభ్ పంత్ గారిని మేము అభినందించుచున్నాము. రాజ్యాంగ సవరణకుసంబంధించినబిల్లు లోకసభ ఆమోదించి సరిగా రాజ్యసభలో ప్రవేశపెట్టబడిన రోజుననే గోవిందవల్లభ్ పంత్ గారి జన్మదినోత్సవము వచ్చుటలో చక్కని సందర్భశుద్ధి గలదు. భారతప్రజలకు నూతన రాష్ట్రాలు అను కానుకలను సమర్పించుటలో యీ సారి శ్రీ గోవిందవల్లభ్ పంత్ గారు తమ జన్మదినోత్సవము జరుపుకొనుట అత్యంత సంతోషకరమైన సంగతి.

మెంజీస్ లండన్ రాక

లండన్, సెప్టెం 11

నూయజ్ కమిటీకి అధ్యక్షుడుగా కల్నల్ నాసిర్‌తో చర్చలకై కెయిరోకు వెళ్ళిన ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్ విమానంలో స్థానిక సమయం 1730 లకు లండన్ చేరుకున్నాడు.

గత రాత్రికి రాత్రే మెంజీస్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్‌తో చర్చించాడు. తన నివేదికను మెంజీస్ సెల్విన్ లాయిడ్‌కు సమర్పించాల్సిఉంది.

మెంజీస్ కమిటీ నివేదికను మళ్ళీ బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ యీడెన్, బ్రిటిష్‌విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి క్రిస్టియన్ పీనూ, ఫ్రెంచి ప్రధాని గేమోలెట్‌లు కలిసి చర్చిస్తారు.

సోవియట్ పరమాణు శక్తి కర్మాగారం

ఇండోనీషియా అధ్యక్షుని సందర్శన

జ్యూరిచ్, సెప్టెంబర్ 11

ఇండోనీషియా అధ్యక్షుడు అహమద్ సోకర్నో నిన్న సోవియట్ యూనియన్ లోని పరమాణుశక్తి ఉత్పాదక కేంద్రాన్ని సందర్శించారు.

సోకర్నో సుప్రీం సోవియట్ అధ్యక్షులు క్లిమెంటీ వొరొషిలోవ్‌తో మాట్లాడారు గూడా.

పరమాణుశక్తి ఉత్పాదక కేంద్రం వద్ద ఇండోనీషియా అధ్యక్షునికి 1960 తో అంతమయ్యే పంచవర్ష ప్రణాళికా కాలంలో రెండు మిలియన్ల నుండి రెండున్నర మిలియన్ కిలోవాట్ల శక్తిని ఉత్పాదనచేసే అణుశక్తి కర్మాగారాల నిర్మించే ఉద్దేశాన్ని రష్యా కలిగిఉన్నదని తెలుపబడినది.

వరంగల్ జిల్లాలో ప్రణాళిక పట్ల నిర్లక్ష్యమా?

వరంగల్, సెప్టెం 11

హనుమకొండ టౌన్ హాలులో నిన్న ద్వితీయ ప్రణాళికా వారోత్సవం సందర్భంగా సభ జరుగవలసి ఉండె. కాని ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగాఉన్న కలెక్టరు శ్రీ అనిల్ జోగాని, స్కూల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామయ్యగాని సభకు హాజరుకాక పోవడంతో వచ్చినటీచర్లు, విద్యార్థులు నిరాశులయ్యారు.

వరంగల్ జిల్లాలో నిన్న పాఠశాలలకు సగందినం సెలవు ప్రకటింపబడిందికూడా.

సెప్టెంబరు 15 న కూడా ఇలాగే జరిగింది. హనుమకొండ టౌన్ హాలులో ప్రణాళికా వారోత్సవం ప్రారంభ దినంనాడు రెండుగంటల పాటు కూర్చుండి విసిగి విసిగారు సభకు వచ్చినవారంతా వెళ్ళిపోయారు.

వరంగల్లులో కూడా ప్రణాళికా వారోత్సవానికి తగినంతమంది రాలేదు, అందుకు సంబంధించిన ప్రచారం కూడా తగినంత జరుగలేదని తెలుస్తున్నది.

కీ. శే. పెద్ది నరసయ్య

హైద్రాబాద్, సెప్టెం 11

అఖిల హైద్రాబాద్ మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యాన ఈసామియాబజారులోగల మున్నూరు కాపు భవనంలో గత ఆదివారం నాడు పెద్ది నరసయ్యగారి మరణం పట్ల సంతాపం వెల్లడిస్తూ సభ జరుపబడింది. పెద్ది నరసయ్యగారు ఆగస్టు 27 న మరణించారు.

శ్రీ నరసయ్యగారు అకౌంట్లు ఆడిటెంట్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఆయన సకలజన బాంధవుడుగా మెలిగాడు. సంఘసేవలో తలనరసినవారు. రాష్ట్రంలో విద్యాగ్రంథాలయోద్యమాల్లో అనుభవం కలవారు. కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయానికి మున్నూరు కార్యదర్శిగా పనిచేశారు. ఆంధ్ర బాలికోన్నత పాఠశాలలో సన్నిహిత సంబంధం కలవారు. మున్నూరు కాపు సంఘంలో జాగృతి కల్గించిన సంఘసేవకులు.

సమావేశంలో పలువురు వారికి శ్రద్ధాంజలి సమర్పించారు.

నాగపూర్‌కు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాక

నాగపూర్, సెప్టెం 11

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అలహాబాద్ స్టేషనులో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. స్టేషన్‌నుండి వీరు నేరుగా రాజభవనానికు వెళ్ళారు. నాగపూర్ మెడికల్ కళాశాలకు ఎదురుగా ఉండే శ్రీరామ్ ధర్మశాలకు డాక్టర్ ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.

వార్ధాకు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ బయలుదేరే ముందుగా డాక్టర్ రఘువీర ఎం. పి. నడుపుతున్న ఇంటర్ నేషనల్ ఎకాడమీ అఫ్ ఇండియాకళ్చర్‌ను దర్శించారు. డాక్టర్ రఘువీర ఈచుట్టు విదేశాల పర్యటించినప్పుడు తీసుకొని వచ్చిన అగ్నేయ ఆసియాకు సంబంధించిన కొన్ని అమూల్య చారిత్రక వస్తువులను వర్ణ చిత్రాలను ఈ ఎకడమీలో భారత రాష్ట్రపతులు చూచారు.

ఎకాడమీని డాక్టర్ ప్రసాద్ దర్శించినప్పుడు వీరితోటు ముఖ్యమంత్రి పండిత్ రవిశంకర్ శుక్లా గూడా కలరు. కాశ్మీర్ కాంబోడియా దేశాల సారస్వతం టిబెట్ సంస్కృత నిఘంటువు నేపాలీ రామాయణం, బర్మా, థాయిలాండ్ దేశాలకు చెందిన చారిత్రప్రతులను ఈ ఎకాడమీలో డాక్టర్ రఘువీర పరిదర్శించారు. అధ్యక్షులు దాదాపు రెండుగంటల సేపు ఎకాడమీలో గడిపారు. తర్వాత నేరుగా సేవనుకు వెళ్ళి తొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో వార్ధాకు వెళ్ళారు.

పట్టపగలు హత్య

నగను అపహరించ ప్రయత్నించిన జేబు దొంగచే

అమరావతి, సెప్టెం 11

25 సంవత్సరాల వయస్సుగల ఒక యువతిని నిన్న లాల్‌దర్వాజా సమీపంలో పట్టపగలు ఒక జేబు దొంగ హత్యచేశాడు. ఈమె మెడలోగల నగను అపహరించాడు.

లీలావతి అను ఈ యువతి వాడిలాల్ సారభాయ్ అన్నత్రిలో తన పేరును రిజిస్టరు చేయించుకొని తిరిగి వస్తుండగా ఈ దొంగ వెంటబడి కత్తితో పొడిచి మెళ్ళోగల నెక్లెస్‌ను అపహరించాడు. ఈమె గర్భవతి కూడా. దొంగను పట్టుకొనడానికి ప్రయత్నించడంలో కత్తితో పొడిచాడు. వెంటనే అక్కడ మూగిన ప్రజలదొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించినది.

తర్వాత ఈమె ఆస్పత్రిలో మరణించినది.

స్వతంత్ర భారతంలో విద్యావిధాన స్వరూపం

ప్రధానోపాధ్యాయుల సెమినార్‌లో శ్రీ ఎక్బోటే ప్రబోధం

హైద్రాబాద్, సెప్టెం 11

విద్యాసంస్థలు ఏదో ఒక మూసలో పోసిన విధంగా మాత్రమే నడవాలన్న ఉద్దేశం పెట్టుకోకుండా విద్యాశాఖాధికారులు ఆయా వ్యవస్థల స్వచ్ఛందాభివృద్ధికి అవకాశం ఇవ్వాలనీ యిందువల్ల కొంత కాలానికి మంచి విద్యాలయాలు, ఉపాధ్యాయులు బయలుదేరే అవకాశం ఉంటుందని బహుశాఖార్థసాధక విద్యాలయ ప్రధానోపాధ్యాయుల సెమినార్‌కు ప్రారంభోత్సవంచేస్తూరాష్ట్ర విద్యామంత్రి శ్రీ గోపాల్‌రావు ఎక్బోటే ఉద్ఘాటించారు.

శ్రీ గోపాల్‌రావు ఎక్బోటే ఇంకా ఇలా అన్నారు.

'బోధనా పద్ధతి బోధించే విధానం సెలెబస్‌ను నిర్ణయించే పద్ధతి మొదలగు వానిపై విద్యార్థుల వైజ్ఞానిక తృష్ణఆధారపడి ఉంటుంది- విద్యార్థులకు బోధింపబడు కోర్సులు వారి గ్రహణశక్తియిని అధిగమిస్తే పాఠ్యవిషయాలు గగన కుసుమాలుగా పరిణమిస్తవనుటకు సందేహంలేదు. పాఠశాలలో పాఠ్యమైన విధానం సక్రమంగా ఉండనందువల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులపట్ల ఉండవలసిన గౌరవ పూజనీయభావాలు లోపించడానికి కారణాలౌతాయి. పాఠశాలలోనేగాక విద్యాలయాల ఆవరణల బయటకూడ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులుగానే ఉండడం చాల సమంజసం. విద్యాలయాల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల బుద్ధివికాసాన్ని సర్వతోముఖంగా అభివృద్ధిగావించడానికి దోహదం చేయాల్సి ఉంటుంది.

స్వతంత్ర భారత సత్తాకను అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ శిక్షణ గరపడంలో ఉపాధ్యాయుల కార్యతయే ప్రధానతరంగా ఉందని విద్యామంత్రి ప్రబోధించారు.

మూడురోజులు జరుగు సెమినార్ సమావేశంలో నూతన విద్యావిధానాన్ని చర్చించడంతోపాటు, సెలెబస్, పరీక్షల నిర్వహణ విధానం, క్రమశిక్షణ ఉపాధ్యాయుల కార్యతత విద్యార్థుల పాఠశాలేతర కార్యక్రమాలు, గ్రంథాలయాలు వాటి ఉపయోగ విధానం ఆదిగా గల విషయాలు చర్చింపబడతాయి.

సమితికి ఈజిప్టు ప్రభుత్వ నోట్

న్యూయార్క్, సెప్టెంబర్ 11

సంయుక్త రాజ్య సమితిలో ఈజిప్టు శాశ్వత ప్రతినిధి సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డుకు ఈజిప్టు ప్రభుత్వం పంపిన నోట్‌ను అందజేశాడు. ఇందు నూయజ్ కాలువ ద్వారా అన్ని రాజ్యాలకు నౌకాయాన స్వాతంత్ర్యమును ఇచ్చే 1888 కాన్ స్టాంటినోపుల్ కన్వెన్షన్‌ను సవరించుటకై ఒక సమావేశాన్ని విస్తరించవలసినదిగా కోరబడినది.

ఇంగ్లీషులో విద్యాబోధ

చీఫ్ జస్టిస్ సమర్థన

హైద్రాబాద్, సెప్టెం 11

సాంకేతిక విద్యారంగంలోను, యూనివర్సిటీ కోర్సులకు విద్యాబోధన ఆంగ్లంలోనే జరగాలనీ, కొకండరి విద్యార్థియిలో ఇంగ్లీషును నిర్బంధ విద్యగా ఏర్పాటు చేయాలనీ విద్యామంత్రులసమావేశంలో తీసుకోబడిన నిర్ణయాన్ని హైద్రాబాద్ చీఫ్ జస్టిస్ శ్రీపతిరావుపల్నిట్కర్ సమర్థించారు.

ఆయన నిన్న నిజాం కళాశాల మురాలీ యూనియన్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో మన దేశంలో ఆంగ్లభాషను ప్రవేశపెట్టినప్పటికీ అదృష్ట వశాత్తు దేశ సమైక్యతాశక్తిగా ఇంగ్లీషు పనికి వచ్చింది. అంతేకాక అందరూకూడా అది ప్రాంతీయ భాషల స్థానాన్ని పూరకాలవని కూడా అంగీకరించారు అని శ్రీపల్నిట్కర్ అన్నారు.

విద్యార్థులు ఒక్క భాషను నేర్చడంతో సంతృప్తి చెందరాదని కూడా ఆయన అన్నారు.

రక్షణ వ్యవస్థలలోని మిగులు ఉద్యోగులు

కొంతమందిని మినహాయించి రిట్రెంచి చేయబడగలరనివెల్లడి

కొత్తఢిల్లీ, సెప్టెం 11

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు మరియు ఇతర రక్షణ వ్యవస్థలలోగల మిగులు పనివారలను కొద్దిరోజులలో రిట్రెంచి చేసే ఉద్దేశాన్ని భారత ప్రభుత్వం కలిగిఉన్నది.

లోక సభలో రక్షణ మంత్రి డాక్టర్ కె. ఎన్. కట్జూ చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వం మిగులు పనివారల తొలగించుటకేనిర్ణయించినదని వెల్లడించారు.

ఈ పనివారల తొలగింపడంలో కొంతమందిని రిజర్వుగాఉంచుకొనడం జరుగుతుంది. ఇట్టివారు అవసర సమయాలలో ఉపయోగించబడుతారు. పర్మనెంటు రిట్రెంచి చేయడములో నిపుణులను పనివారణ అర్థ నిపుణులు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో పనిచేసేవారుగా పర్మీకరింపబడి పదిన వత్సరాల సర్వీసు కలవారు తొలగింపబడరని డాక్టర్ కట్జూ పేర్కొన్నారు. రక్షణ మంత్రాంగం కృషివల్ల తొలగింపబడబోయే పనివారలకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు వెదకబడుతున్నవి. ఇప్పటివరకు 4 వేల మందికి ఉద్యోగాలు చూపబడినవి. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలోని పౌరులు వినియోగించుకొనవస్తువులు ఉత్పత్తి చేయుటకై కొన్ని వేలమంది తీసుకొన బడగలరు. ఇన్ని ప్రయత్నాలుజరిగినా ఇంకా ఆరువేలమంది కార్మికులు మిగులుగా ఉండి తొలగింపబడుటకై వేచివుండవలసి వస్తున్నది.

భూమి తగాయిదా

కౌలుదారుకు మరిద్దరికి గాయాలు

వరంగల్, సెప్టెం 11

ములుగు తాలూకా లక్ష్మీదేవిపేట గ్రామంలో ఒక భూస్వామికి కౌలుదారుకు మధ్య జరిగిన వివాదంలో ముగ్గురు గాయపడినారు.

భూస్వామి తుపాకిని తీసుకొని తన మనుష్యులు లాఠీ తీసుకొని వచ్చినారని ఈ ఘర్షణలో నర్సయ్య అను కౌలుదారుకు తుపాకి వల్ల గాయాలు తగిలినవని చెప్పబడుచున్నది- భూస్వామి కౌలుదారును భూమినుండి బలవంతంగా తొలగింపదలిచాడట. భూస్వామిపైపు గాయపడినది ఇద్దరు. నర్సంపేట పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

(యు-పి-ఐ)

భూదానవారము

హైద్రాబాద్, సెప్టెం 11

హైద్రాబాదునగరంలో భూదానవారం నేటిఉదయం భూదానసాహిత్యపు అమ్మకంతో ప్రారంభమైనది. భూదానకార్యకర్తలు సంపత్తిదానాన్నికూడా సేకరిస్తున్నారు-

భూదానఉద్యమ జనకుడు ఆచార్య వినోభాభావే జన్మదినసందర్భంలో సర్వోదయ సాహిత్యప్రచారసమితి చేసిన అపీలును అనుసరించి ఈవారం ప్రారంభించబడినది.

ఆంధ్రదేశ ప్రముఖ భూదాన కార్యకర్త లవణం నాయకత్వంలో నగరపు వివిధ మహల్లాలను భూదాన కార్యకర్తలు పర్యటిస్తున్నారు.

శ్రీ వి. రామచందర్ రావు

హైద్రాబాదు, సెప్టెంబర్ 11

రెవెన్యూబోర్డు సభ్యుడు ప్రభుత్వ పునరావాస ఎక్స్ అఫీషియో సెక్రెటరీ హైద్రాబాదు కాండిడేట్ అస్సిస్టాడియన్ అగు వి. రామచందర్ రావుగారి సర్వీసెస్ భారత ప్రభుత్వమునకు అప్పగించబడినవి. ఆర్థిక మంత్రాంగం క్రింద వార్తర్న్ రీజియన్ ప్రాంతీయ డైరెక్టర్‌గా నియమింపబడుటకై ఈ మార్పు జరిగినది.

నూయజ్ సమస్యపై బ్రిటన్ ఫ్రాన్సుల సంప్రదింపులు

సమితికి ఈవివాదాన్ని తీసుకొని వెళ్ళాలనేతలంపు లేనంతలేదట

లండన్, సెప్టెం 11

బ్రిటిష్ ప్రధాని ఈడెన్ మరియు ఫ్రెంచినాయకులు మోలెట్ పీనో బ్రిటిష్ విదేశాంగమంత్రి లాయిడ్ నలుబదినిముషాలపేపు నూయజ్ సమస్యపై సంప్రతించారు- ఈ సమావేశంలో బ్రిటన్‌లోని ఫ్రెంచి రాయబారి ఫ్రెంచి విదేశాంగమంత్రాంగ కార్యదర్శి ఫ్రాన్సులోని బ్రిటిష్ రాయబారి బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపకార్యదర్శిగూడా పాల్గొన్నారు.

ఉభయపక్షాలవారు సమావేశం వివరాల రహస్యంగానే ఉంచాలని నిర్ణయించుకొన్నారు. ఈ సమావేశంలో నూయజ్ సమస్యను సంయుక్త రాజ్యసమితికి తీసుకొనిపోయే విషయం చర్చకురాలేదని తెలుస్తున్నది. దీనిలో నూయజ్ సమస్యను బ్రిటిష్ ఫ్రాన్సులు తొలిమారుగా పరిశీలించినవి- తుదినిర్ణయాలు తీసుకొనే ముందుగా యునైటెడ్ స్టేట్సుగూడా సంప్రదింపబడవచ్చు-

నూయజ్ వివాదంపై నడదినఉత్తర ప్రత్యుత్తరాలను ఇతర వివరాలను త్వరలో బ్రిటిష్‌ప్రభుత్వం ప్రచురింప గలదని నేడు వెల్లడి చేయబడినది-

సమైక్యాంధ్ర మంచిది

శ్రీ జి. వెంకటస్వామి ప్రకటన

హైద్రాబాదు, సెప్టెం 11

ఐ. ఎన్. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామిగారు నేడొక ప్రకటనలో ఇలా వ్రాస్తున్నారు:

"పేతశాలు, కరవు భృతులను గురించి పునర్విచారణ జరపేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన్నదని కోరుతున్నాను. ప్రభుత్వమే అఖిలభారత స్థాయిని పేతన నిర్ణాయక సంఘాల ఏర్పాటును తలపెట్టినందునను ప్రస్తుతం హైద్రాబాదులో తలపెట్టబడిన సమ్మెను వాయిదా వేయడమే మంచిదని భావిస్తున్నాను. రాష్ట్ర విభజనను సాకుగా తీసుకొని కార్మికుల వ్యవహారంలో మంద కొడిగా అలసత్వంతో ప్రవర్తించరాదని ఒక గడువులోపల యీ వేతనాల నిర్ణయం గురించి తేల్చవలసి ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

బద్రుకా కాలేజి తెలుగు విద్యార్థి సమితి

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

బద్రుకా వాణిజ్య కళాశాల తెలుగు విద్యార్థిసమితికి ఈ సంవత్సరము ఈ క్రింది విద్యార్థులు ఎన్నికైరి.

అధ్యక్షుడు: కె. వెంకటేశం, ఉపాధ్యక్షుడు: కె-యస్ ప్రకాశరావు, కార్యదర్శి: జి. వెంకటరావు.

ఆచార్య శ్రీ మారేమండ రామారావుగారు 10వ తేదీన ఈ సమితికి ప్రారంభోత్సవము జరిపిరి. వారు ఆంధ్రోద్యమములో వారికి నేటికి ఆంధ్రులు సల్పిన పోరాటాన్ని సంగ్రహముగా తెలిపిరి. భారత దేశములో సామ్రాజ్య పాలకులుగా సారస్వత అభిలాషులుగా సాహిత్య రత్నాలుగా స్వాతంత్ర్యపిపాసులుగా స్వరాజ్యకై స్వరాష్ట్రాన్ని కూడా కాళ్ళదన్నుకొన్న స్వార్థరహిత ఔదార్యవంతులుగా వన్నెకెక్కిన ఖ్యాతి ఒక్క ఆంధ్రులదేఅనియు భారతదేశ చరిత్రలో వివిధ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కళారంగాలలో ప్రప్రథములుగా ఆంధ్రులే నిలిచిరనియు శ్రీరామారావుగారు తమ ఉపన్యాసములో తెల్పిరి.

తరువాత కార్యదర్శి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది. శ్రీ విద్వాన్ అమరనాథ్ శ్రీగారు ఈ సభకు అధ్యక్షత వహించిరి.

భారత రాయబారితో నాసర్ సంప్రదింపులు

కైరో, సెప్టెంబర్ 11

ఈజిప్టుఅధ్యక్షుడుగమాల్ అబ్దుల్ నాసర్ ఈజిప్టులోని భారత రాయబారి అలియావర్ జంగ్‌తో గతరాత్రి ఒక గంటసేపు సంప్రదించాడు.

వేజ్ బోర్డుల సిఫారసులు

ప్రభుత్వం నిర్ణయం ఇవ్వడంలో ఎట్టి ఆలస్యం జరుగలేదని ముఖ్యమంత్రి

హైదరాబాద్, సెప్టెంబరు 11

వేజ్ బోర్డుల సిఫారసులపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఇచ్చుటకు మూడు సంవత్సరాలు జాగు చేసిందని కార్మిక నాయకులు చేసిన ఆరోపణలు సరికావని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు తెలిపారు.

ప్రభుత్వమునకు తమ సిఫారసుల అందచేయడానికే వేజ్ బోర్డులు రెండు సంవత్సరాల తీసుకొన్నాయి. ప్రభుత్వం ఇవి అందచేసిన సిఫారసులు పరిశీలించి తొమ్మిది మాసాలలోగాతన నిర్ణయాన్ని తెలిపినది. అని ముఖ్యమంత్రి అన్నారు. వాస్తవం ఇలా ఉండగా ప్రభుత్వంపై కార్మికనాయకులు ఆలస్యపు నిందను వేయడం సరికాదు. వేజ్ బోర్డులన్నీ కార్మిక నాయకులతో కూడుకొని ఉన్నవేను.

హైదరాబాద్‌లో భవననిర్మాణం

రెండుంబాతిక కోట్ల ఖర్చుతో

కర్నూలు, సెప్టెం 11

ద్వితీయ ప్రణాళికా కాలంలో హైదరాబాద్‌లో భవననిర్మాణ కార్యక్రమానికై 152 లక్షలను కేటాయించడానికి ఆంధ్ర మంత్రివర్గం నిన్న సమావేశమై నిశ్చయించింది. ఆంధ్రప్రభుత్వ ఉద్యోగులకు హైదరాబాదులో వసతులు కల్పించడం ఎల్లగూడ అవసరమే.

హైదరాబాద్ ప్రభుత్వంకూడా ఇందుకు 78 లక్షలు కేటాయిస్తున్నది.

కాగా హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతరపున రెండుంబాతికోట్లు భవననిర్మాణాలనిమిత్తం ఖర్చుపెట్టబడగలవన్నమాట.

భారతదేశ ప్రగతి

యు. ఎస్. ప్రధాన న్యాయమూర్తి సానుభూతి

వాషింగ్టన్, సెప్టెం 11

యునైటెడ్ స్టేట్సు ప్రధానన్యాయమూర్తి ఎరల్ వారెన్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ భారత ప్రభుత్వం మరియు ప్రజలతట్ల తనసానుభూతిని వ్యక్తం చేశారు.

భారత దేశంనుండి తిరిగివచ్చిన తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారతప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించుటకు కృషిచేస్తున్నదని స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామిక వ్యవస్థను ఏర్పరుస్తున్నదని భారతప్రభుత్వానికి ప్రజలకు ఎన్నో సమస్యలు ఉన్నాయని తాము గ్రహించినటుల తెలిపారు.

కొద్ది సంవత్సరాలలోనే భారత ప్రభుత్వం చాలా ప్రగతిని సాధించినదని ఈయన అన్నాడు.

శ్రీ ఎస్. ఆర్. లింగయ్యగారి కాలధర్మం

ప్రముఖవ్యాపారస్థులు, కంట్రాక్టరు

సికింద్రాబాద్, సెప్టెం 11

సికింద్రాబాద్‌లోని ప్రఖ్యాత కలపవర్తకులు, పి-డబ్ల్యు-డి- కంట్రాక్టరునగు శ్రీ ఎస్-ఆర్- లింగయ్యగారు యీతెదయం 5 గంటలకు కాలధర్మం చెందారని తెలుపుటకు చింతిల్లుతున్నాము-

ఆయనవయస్సు 44 సంవత్సరాలు కొంతకాలంగా ఆయన వ్యాధిపీడితులై మారేడ్‌పల్లిలోని శాంతి నర్సింగ్ హోంలో చికిత్సపొందుతూ ఉన్నారు.

ఆయనకు భార్య, 5 కుమారులు, ఇరువురు సోదరులు ఉన్నారు.

నేతాజీ విచారణ కమిటి రిపోర్టు

ప్రధానిచే పార్లమెంటుకు సమర్పణ

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 11

నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణాన్ని గూర్చి విచారణ చేయుటకు ఏర్పరచబడిన కమిటీ 1945 ఆగస్టు 18వ తేదీన ఫార్మోసాలో విమాన ప్రమాదంలో మరణించాడనే నిర్ణయానికి వచ్చినదని, నేతాజీ చితాభస్మం టోకియోలో రెంకోజి దేవాలయంలో భద్రపరచబడి ఉన్నదని ప్రధాని నెహ్రూ పార్లమెంటుకు ఈ కమిటి రిపోర్టును అందిస్తూ తెలియచేశారు. నేతాజీ చితాభస్మాన్ని తగు గౌరవంతో భారత దేశానికి తెచ్చి ఒక స్మారక చిహ్నాన్ని నెలకొల్పవలెనని గూడా వీరన్నారు-

ప్రధాని ఈ కమిటి నేకరించిన సాక్ష్యం నేతాజీని గూర్చి వ్యాపింపచేయబడిన వదంతుల అన్నింటిని తుద మట్టించినదని వారి మరణం ఖాయమేనని, ఈ విచారణ కమిటి సాక్ష్యాన్ని పార్లమెంటు అంగీకరించాలని అన్నారు. కమిటియొక్క మిగత సిఫారసులు నేతాజీ కుటుంబానికి సంబంధించినవి కావున వాటి పై ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోజాలదని వివరించారు.

ఈ రిపోర్టు పై కమిటీ యొక్క ఇద్దరు సభ్యులు సంతకాలు చేశారు. వారు రైల్వే మంత్రి పార్లమెంటరీ సెక్రెటరీ హనవాజ్ ఖాన్ (చైర్మెన్) అండమాన్ నికోబార్ దీవుల చీఫ్ కమిషనర్ ఎస్-ఎన్- మిశ్రా, మూడవ సభ్యుడగు నేతాజీ సుభాష్ సోదరుడు సురేశ్ చంద్రబోస్ దీని పై సంతకం చేయలేదు.

నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు: ఈ ముగ్గురు సభ్యుల కమిటీ వివిధ స్థలాలకు వెళ్లినది. జపాన్‌లో పలువురి సాక్ష్యాన్ని సేకరించినది. తమ పర్యటనను పూర్తి చేసుకొన్న తర్వాత నివేదికను సిద్ధం చేశారు. నివేదిక సిద్ధం చేయుటకు ముందుగా వీరు పరస్పరం అంగీకరించిన అంశాలు నివేదికలో పొందు పరచవలసిన బాటిని గూర్చి లిస్టు తయారు చేసి సంతకాలు చేశారు. దీనిపై బోస్ సంతకం చేయలేదు తాను వేరేరిపోర్టును వ్రాస్తానని అన్నాడు మూడు వారాల పాటు ఆగినా వేరేరిపోర్టును వాయిదం కాని ఆతని అభిప్రాయాన్ని తెలపడం గాని జరుగలేదు.

ఈ నివేదికలో ఆతను ఎంతవరకు అంగీకరించినది లేక వ్యతిరేకించినది తెలియదు. బహుశః మొత్తం నివేదికే ఆతనికి నచ్చలేదేమో? జపాన్ ప్రభుత్వం ఎంక్వయిరీ కమిటికి చేసిన సహాయానికి ప్రధాని కృతజ్ఞతల తెలిపారు.

కమిటి జపాన్‌లో 32 మందిని బాంకాక్‌లో నలుగురిని సైగాన్‌లో ముగ్గురిని ఢిల్లీ, కలకత్తాలలో కలిపి 28మందిని పరిశీలించినది. నేతాజీ గురి అయిన విమాన ప్రమాదం నుండి బయట పడినట్టి ఆరుగురు జపానీయులను నేతాజీకి తుది ఘడియలలో చికిత్స చేసిన ఇద్దరు డాక్టర్లను గూడా ఈ కమిటి విచారించినది.

యుద్ధం సమాప్తమైన తర్వాత నేతాజీని గూర్చి పౌర మరియు సైనిక సూత్రధారి దళాలు అరిసిన విచారణ రిపోర్టుల గూడా పరిశీలించినది.

దివ్యజీవనమునకు మహాత్ముల ఆదర్శం

సేవద్వారానే పునీతం కాగలమని రాణి లలితాదేవి

హైద్రాబాద్, సెప్టెం 11

గాలిపూరా దివ్యజీవనసంఘఆధ్వర్యంలో ఈమధ్య స్వామి శివానంద 70వ జన్మదినోత్సవము న్యాయాధిపతి శ్రీ విఠ్ఠల్‌రావు దేశపాండేఅధ్యక్షతన జరిగినది. అప్పుడు శ్రీ రాణి లలితాదేవి చేసినప్రసంగమిది:-

ఒక మహాత్మునినుంచి చెప్పవలయునని నా మనస్సు పరితపించుచుండెను. నూర్యునికి నమస్కారము కొనర్తుము. నముద్రము నకు నముద్రజలము చేతనే అర్ఘ్యము విడుచుము. శంకరునకు అతని జటాజూటమునుండి ప్రవహించు ప్రవన్న గంగాజలము చేతనే అభిషేకము చేయుదురు, భక్తిచే, నమ్రతచే మనము మహాత్ములనుగురించి తెలిసిన తీరున మాట్లాడుదుము. మేము ప్రపంచపర్యటన చేసినపుడు కేరళయాత్రలో శ్రీ శివానందస్వామివారి కీర్తి పలుముఖములవింటిమి. వారు పలురకముల వైద్యములనుసేర్చి అమితమైన కీర్తినిపొందుచు కీర్తికన్య జయమాలను తనమెడలో వేయనమయమున ప్రపంచజీవితమును తిరస్కరించినన్యాసించి హిమవత్పర్వత గుహలలో నివాసమేర్పరచుకొనిరి.

హిమాలయములలో తపస్సు చేయుటయనిన "ఆకలి, చలి, గాలి, ఎండతో పోరాడుటం. ఒక్కొక్కప్పుడు స్వామీజీ నీరుమాత్రమే త్రాగి ఉండేవారు. కట్టెలు ప్రోగు చేసి మంటపెట్టుకొని చలిని కాచుకొనేవారు. వ్రేళ్ళతోడ మహావృక్షములు పెరికివేయగాలి మహోధ్వనిచేయుచు వీచునప్పుడు గుహలలో తలదాచుకొనెడివారు. హిమాలయములలో చలి ఎంతఎక్కువతో ఎండకూడా అంతతీక్ష్ణము- సూర్యుడు ప్రచండతీక్ష్ణ కిరణములచే మండును కరిగిని ప్రవహించేయుసమయము ఆ ప్రవాహమునందలి జలములో గుడ్డను తడిపి తలపైవేసుకొనెడివారు శరీరముపైధ్యానముంచక వారు శాస్త్రిక సాధనలుచేయుచున్నయుమలపాలించుచు ఆకలినిద్రలువిడచి భక్తియోగముద్వారా ఆత్మ సాక్షాత్కారమును పొందిరి. బాహ్యప్రపంచమునుమరచి వారు ఆత్మసమాధిని పొందెడివారు.

ఇనుపముక్క నూదంటురాయిని సమీపించినముల మనుష్యులు వీరిని సమీపించుటచూచి స్వర్గాశ్రమములోని అహంకార పూరితులగు సాధువులు వీరిని ఆశ్రమము విడచు పరకు అమితబాధలపెట్టిరి.

ప్రపంచమును విడిచి కొందరు సాధువేషములను ధరింతురు. కాని అశాంతములు, కామ క్రోధములు అను, పేనను మండుచుండుచుకొని అహంకారమను రాజు వీరిని ఎదిరించుచుండును. కన్నులు ముక్కుమూసుకొని కాపీనములు ధరించి గుహలలో నివసించినంత మాత్రముననే ఆత్మజ్ఞానము కలగదు. మనస్సుయొక్క ప్రచండవేగము అణగదు. హిమాలయమునుతీసి వేరొకచోట పెట్టవచ్చు, సముద్రమును ఇంకింపచేయవచ్చు, సూర్యుని గుప్పిటబట్టవచ్చు కాని మనస్సును ఆజ్ఞాపించుట దుస్తరము. అని స్వాములవారు అందురు. విశ్వామిత్రుడు ప్రతి సృష్టిచేసినాడు కాని అది బ్రహ్మ సృష్టివలె నశ్వరమునదే. శ్రీవసిష్ఠులవారివలె విశ్వామిత్రుని మనస్సును ఇయింపజాలలేదు. జ్ఞానులను అహంకారము మిక్కిలి బాధించునందురు.

స్వర్గాశ్రమమునందలి సాధువుల నహవాసము విడచి శ్రీ శివానంద స్వామి ఆనంద కుటీరమును ప్రారంభించెను. జ్ఞానులు తమకువచ్చు కష్టముల శాంతముతో ననుభవించి ఉచ్చస్థానము నాక్రమింతురు. అజ్ఞానులు పతితులగుదురు. అధోగతిని పొందుదురు.

ప్రతిప్రాణికూడా భగవత్స్వరూపమనుట నిజమేకాని 'పెరుగులో' పెంకాయలోనున్న నీటికిని, మిరప, చింత, నేల, పండ్లలోనున్న నీటి కింత భేదముండునో అలాగే ప్రాణి, ప్రాణిలో భేదముండును.

శ్రీ స్వామీ శివానంద ప్రతిపైసా పదివేలకు తక్కువ లేకుండా ఖర్చు చేసి ఇంతగొప్ప ఆశ్రమము ఎందుకు నడిపింపవలయునని అడుగుదురు. మహాత్ములకు కర్మలగొడవ యెందులకు? కుశంకలు మనకు సాధారణముగా వచ్చుచుండును. అవి తీర్చనిది తరగనటుల పూర్వ జన్మల సుకృత దుష్కృతముల ననుసరించి అందరు కర్మలచేయుదురు, కాని మహాత్ములు చేయు కర్మలకు, మనము చేయు కర్మలకు, ఆకాశమునకు పాతాళమునకున్నంత భేదమున్నది. చల్లని ఎంత కురిసిన తన్నరానటుల, ఇనుకను గానుగలో తోలింతయు త్రిప్పిన నూనెరానటుల, చేయుండిన గింజల నుండి మొలకలు రానటుల, మహాత్ములు చేయు కర్మలనుండి కొత్త కర్మలు పుట్టవు. మనము ప్రారబ్ధ కర్మలననుభవించుచు కొత్త కర్మలు చేయుదుము. పండ్లుతినునప్పుడు వాటి విత్తనములచే కొత్త మొలకలు మొలచునటుల మనకర్మలకు కర్మలు మొలచును. కావునచే జననమరణ చక్రము నందు తిరుగుచుందుము- కుష్టరోగి తన పుండ్లపై వ్రాలు ఈగలను దూరును. అగ్నికి తనచేడి, కత్తికి తనవదను, తెలియనటుల జ్ఞానహీనుల మధ్య మనము మన నిజస్థితిని గ్రహించజాలము. గుడ్లగూబ సూర్యుని చూడజాలదు కావున ఆతని మహత్వమును తెలుసుకొనజాలదు.

"మహాత్ముని తెలుసు కొనుటకు మనలో అనగింత అంతయైన మాహాత్మ్యము ఉండవలయును. మహాత్ముడు అద్దమువలె స్వచ్ఛమైనవాడు. మన ప్రతిబింబమే అద్దము ముందు నిలచిన కానుపించునటుల మహాత్ముని నిలో మనమంచి చెడ్డలను చూతుము.

సూర్యుడు చిన్నగా కానుపించినను, అమిత ప్రకాశమును ప్రతిఫలము కాశించక చెడజల్లు నటుల మహాత్ములు అన్ని విధముల లోకసేవ చేయుదురు. గారి ఉన్నచోట శంకరు డుండునటుల, చంద్రుడున్నచోట చెన్నెల ఉండునటుల, మహాత్ములున్న చోటనే జ్ఞానముండును. నదీజలములు సముద్రమున ప్రవేశించినను, పున్నమి చంద్రుడు సముద్రములో కల్లోలము కలిగించినను సముద్రము పెరగదు, తరగదు. మహాత్ములు పైనదాహరించిన సముద్రము వలె గంభీరులునిందాస్తుతులు వారిని కలవర పెట్టజాలవు. దీపము వత్తిని బూడిద చేయునటుల మహాత్ములు తమ దివ్యజీవనమును లోక సేవకై అర్పింతురు.

"స్వర్గమునకు ద్వారము మహాత్ముల సేవయని" జ్ఞానేశ్వరులవారన్నారు. మహాత్ముని దర్శించుటకు పోలి జన్మ లెత్తవలయునేమో? వారి నడుమ దేశములను బడసి ఆత్మ దర్శనము బడయుటకు ఎన్ని యుగములు గడవ వలయునో? కావున స్వామి శివానందవంటి మహాత్ములను తనువు, మనములచే సేవించి కృతార్థులు కావలయునని నా ప్రార్థన. పరకు వేది ఇనుముపై బంగారము చేయునటుల, కామధేనువు కోరిన కోర్కెలను ప్రసాదించునటుల, మహాత్ములు అహంకార రహితులనే కటాక్షింపగలరు.

జపాన్ తుఫానులో 17 గురి మృతి

టోకియో, సెప్టెంబర్ 11

నిన్న జపాన్ పశ్చిమ తీరంలో ఏర్పడిన తుఫానువల్ల 17 గురు చనిపోయారని 42 మంది గాయపడ్డారని తెలియవచ్చింది. ముఖ్యంగా నాగసాకీ, ఫుకోకానగరాలు చాలా దెబ్బతిన్నాయి.

పంచవర్ష ప్రణాళికావారము

గుంటూరు, సెప్టెం 11

పంచవర్ష ప్రణాళిక వారోత్సవము శ్రీ గట్టు సీతారామరావుగారి అధ్యక్షతలో ప్రాథమిక పాఠశాల ఆవరణములో 8వ సెప్టెంబరునుండి ప్రారంభమయినది. ఈ ప్రణాళిక సాధించినవిజయాలను ప్రజలకు తెలుపనయినది.

ఉదయము ప్రభాత ఫేరీలో విద్యార్థులు ప్రణాళిక ఆశయాలను తెలిపిరి- పాఠశాల ఆధ్వర్యమున ఆటలపోటీలు, వ్యాసరచన పోటీలు, సూలు వదుకు పోటీ మరియు నాటకప్రదర్శనము జరుపబడినది-

శ్రీ కె. కిష్టయ్య, ప్రధానోపాధ్యాయులపక్షమున విజేతలకు బహుమతులు సంగ్రహించెను.

14-9-56 నుండి గొప్ప విడుదల.

నిగార్ ఫిలిమ్స్ సమర్పించు

గులామ్ బేగమ్ బాదషా

తా; షిలారమణి, దిల్ జీత్ డబ్లు. ఎమ్. ఖాన్ జానీవాకర్,

దర్శకత్వము: జుగుల్ కిషోర్. సంగీతము: సుదిపత్.

ఒకే పర్యాయము:

స్టేట్ జియా ???

హైద్రాబాద్. మల్లేపల్లి. సికింద్రాబాద్.

(Trupix) గిరి ఫిలిమ్స్ కార్పొరేషన్.

4 వ సంయుక్త వారము.

అద్భుత సాహసకృత్యములతో నిండిన వినోదరస చిత్రము.

శంకర్ ప్రొడక్షన్స్ **"సదారమ"**

(తెలుగు)

తారాగణం: ఎన్. జానకి, ముక్కామల, రేలంగి, కాశీ.

ఎ. వి. ఎమ్. స్టుడియోలో నిర్మించబడినది.

చిత్రా సికింద్రాబాద్. రాహత్ హైద్రాబాద్.

(Trupix) కర్నాటక ఫిలిమ్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

రాణి పిక్చర్స్ **'ఆస్తిక్'**

తారాగణం: సాహుమోదక్, పారో, మీనాక్షి, బి. ఎమ్. వ్యాస్, రమేష్‌కిక్కి, జోషి.

ఒకే పర్యాయము:

రాయల్ హైద్రాబాద్ & మినర్వా సికింద్రాబాద్.

లక్ష్మి గుల్బర్గా.

Trupix. శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఆల్ ఇండియా పిక్చర్స్

'అన్‌జాన్'

వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జానీవాకర్.

జమ్‌షెడ్‌మహల్ కమల్

హైద్రాబాద్. హైద్రాబాద్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

(మహబూబ్‌నగర్ ప్రమాదపు న్యూస్‌రీలు చూపబడు చున్నది)

జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ మోహన్ కొరంగాబాద్. రంజిత్ రాయ్‌చూర్.

Trupix కం. విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మన గ్రామాల్లో సహజంగా కనిపించే..... డప్పుల కోలాటాలు మేజువాణీలు పెద్దపులి వేషాలు అనుపమ వారి ముద్దుబిడ్డలో తొలిసారి చూడండి.

ఇంటిల్లవాది చూడవలసిన చిత్రం.

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

(తెలుగు)



నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

సాగర్ ★ ప్యారడైజ్

హైద్రాబాద్. నేడు 2 ఆటలు:- 6-0, మరియు 9-30 గం॥ సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

Cima నవయుగ రిలీజ్.

ప్రతి వారికి ముఖ్యమైన

కవిరాజ్ యన్. యన్. సెన్ వారి

అమృతవల్లి కషాయము.

రక్తవృద్ధికి దివ్యౌషధము మరియు ఎనిమియా, బలహీనత, కాలిన పుండు, కాట్లు, మున్నగు చర్మ వ్యాధులనిర్మూలనకు పనిచేయును. ఈ ఔషధము యొక్క ప్రతి బిందువు అధిక రక్తము నుంచి ఆరోగ్యము కొనంగును.

బృహత్ అమృతవల్లి కషాయము.

చెడు రక్తమును పరిశుభ్రపరచు ఔషధము, గాయములు, కాలిన పుండ్లు మున్నగు వాటికి అద్భుతముగా పనిచేయును.

పంచతిక్త కషాయము.

మలేరియా, దీర్ఘజ్వరము లివర్, స్ప్లీన్ వ్యాధులకు అమోఘముగా పనిచేయు ప్రఖ్యాత ఔషధము.

వసంత కుసుమాకర రసము.

అతిమూత్రము, బలహీనత, మూత్ర వ్యాధుల నిర్మూలనకు దివ్యౌషధము.

సిద్ధ మకరధ్వజము.

సాధారణ బలహీనత, నరముల బలహీనత, మానసిక దుర్బలత్వము మెదడు బలహీనత, మున్నగు అనారోగ్యములకు పనిచేయును.

భాస్కరారిష్ట:-

దగ్గు, జలుబు రొయ్యు పడిశము చాపు, పెన్యుమోనియా, మొదలగువాటిని, కంటనే తగ్గించు దివ్యౌషధము అన్ని విధములైన గుండె బలహీనములకు తగినమందు.

కవిరాజ్ యన్. యన్. సెన్ & కం.

ప్రైవేట్ లిమిటెడ్

18/1 & 19, లోయర్ చిట్‌పూర్ రోడ్ కలకత్తా-1.



రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

గురువారం, సెప్టెంబరు 13

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 శ-వా, 7-15 కార్యక్రమ వివరణ ఎ. ఆర్. వెంకటరామన్ 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 సి. ఎస్. దేశ్ పాండే: ఖయాల్ ఆలయబిల్వల్ విలంబిత్ (తీన్‌తాల్) 8-45 భజన్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఘజల్, గీత్ (రి) 12 50 మ-వా, 1-00 శ్రీ సంసార్ 1-15 వేణువు (రి) 1-50 శ-వా, 2-00 ప్రసారసమాప్తి.

3 45 పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కీర్తావళి (రి) 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 సి. ఎస్. దేశ్ పాండే: ఖయాల్ పూర్వి విలంబిత్ (ఏక్‌తాళ్) దృత్ (తీన్‌తాళ్) 6-15 జావిద్ లతీఫ్: సితార్ ముల్తాని 6-30 గ్రామసీమ ఊరుకాని ముచ్చటలు బౌద్ధ మహావనతలు: బుద్ధకుండల కేళి ప్రసంగము గీతావళి (రి) శ్రీరామచరిత మానస రామాయణ పఠనము మాటా మంతీ వార్తలు, అభిప్రాయాలు లఘుకారు ధరలు: వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ రంగుల రాట్నం హైదరాబాద్ పరిసరములు జార్ మీనార్ ప్రసంగము దండం దండం తాతా (రి) ఇది మీకు తెలుసువా? 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 అపూర్వరాగ కీర్తనలు: వింజమూరి వరద రాజయ్యంగార్ 8-30 ప్రసార గీత్ (ఎ. రి) (ఢిల్లీనుండి రిలే) 9-00 అం-వా, 9 15 ఉ-వా, 9 30 యాంత్రిక పుష్పగుచ్ఛము. రాజగిరి రూపకము (విజయవాడనుండి రిలే) 9-50 ఎ. ఆర్. వెంకటరామన్ 10-00 జావిద్ లతీఫ్: సితార్ దర్బారి 10-15 సి. ఎస్. దేశ్ పాండే: ఖయాల్ మరువేహాగ్ విలంబిత్ (తీన్‌తాళ్) 10-30 ప్రసార సమాప్తి.

ప్రణాళిక దినోత్సవము

వరంగల్, సెప్టెంబర్ 11

పంచవర్ష ప్రణాళిక దినోత్సవము 4 వ తేదీన ప్రభాత్ ఫేరీతో జరుపబడింది పురజనులకు ఈ ప్రణాళిక యొక్క ఉద్దేశ్యము తేటతెల్లమగుటకు ప్రచారము సల్పుచు శ్రీ ఎస్. రామయ్య (న. ఉ) ని ఆధ్వర్యమున సంఘసేవ మరియు గ్రామ పారిశుద్ధ్యము జరుపబడినవి. పాఠశాలఆవరణలో బాలురకు క్షీరములు పోయబడినవి. పట్టణ పాఠశాలలు అధ్యక్షతన సభజరిగెను. ఉమ్మడి గ్రామ ప్రముఖులు, విద్యాకమిటీసభ్యులు, పురజనులు విచ్చేసిరి. ఎస్. రామయ్య, ఆర్. వెంకటేశ్వర్లు బి. వర్దయ్య డి. రాంరెడ్డిగార్లు ప్రణాళిక ఉద్దేశ్యములను తెలిపిరి.

రాత్రి పాటకచేరి విచిత్రవేషధారణ వక్తృత్వ పోటీలు జరిగినవి. పంచవర్ష ప్రణాళిక మీద జానపద కథ చెప్పబడినది.

గ్రామ వార్తలు

నాగార్జునకళాశాల విద్యార్థియూనియన్

నల్గొండ, సెప్టెం 11

నాగార్జున కళాశాల విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం గురువారంనాడు కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఎం-ఎస్- రాజలింగంగారి చేతుల మీదుగా జరిగినది- ప్రిన్సిపాల్ డా॥ జె-సి-కామేశ్వరరావు అధ్యక్షతవహించారు

శ్రీ రాజలింగం భవిష్యత్తులో విద్యార్థులపైగల బాధ్యతలనుగురించి ప్రస్తావించి వివాదగ్రస్త మయిన రాజకీయవ్యవహారాలలో జోక్యం కలిపించుకోవలదని విజ్ఞాన సమార్జనకే ప్రాధాన్యం ఇవ్వవలసిందని క్రమశిక్షణతో వ్యవహరించవలసిందని కోరారు—

విద్యార్థియూనియన్ కార్యదర్శి జానమహ్మద్ వందనము సమర్పించారు.

ప్రణాళికోత్సవము

దాచారం, సెప్టెం 11

'కరీంనగరంజిల్లాలోజ్ఞానకియూనిట్' లోని దాచారం గ్రామములో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 7వ తేదీన ప్రణాళికోత్సవము జరుపబడినది. ఉదయం వైభవముగా పోరేగింపు జరిగినది. పతాక వందనానంతరం పాఠశాలలో శ్రీమురళీధర్ రావుగారు మాలివేలం అధ్యక్షతననభజరుపబడినది. డి. సూర్యనారాయణ, కె. నర్సయ్యగార్లు ఉపన్యసించిరి. బాలురచే 'దొంగరోగము' 'వికటకవి' అను నాటికలు ప్రదర్శింపబడినవి.

బాపూజీ సేవాసమితి

భువనగిరి, సెప్టెంబర్ 11

శా. సే. సమితి అధ్యక్షులు పట్నం కృష్ణమూర్తిగారిలా తెలుపుతున్నారు. "గత సంవత్సరం గాంధీజీ జన్మదినోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుపబడింది. గత సంవత్సరంవలె యీ విడు కూడా, రాష్ట్ర ప్రదర్శన పోటీలు అన్నదానం (పేద ప్రజలకు) గ్రామ పారిశుద్ధ్యము శ్రమదానము బుర్రకథలు ఇతర విశేష కార్యక్రమములతో తగిన సన్నాహాలు జా-సే- సమితి కార్యకర్తలు చేయుచున్నారు. యీ కృషి ఫలించటానికి భువనగిరి ప్రజలు విరివిగా విరాళములు నిచ్చి, సహకరించాలని ప్రార్థన.

ప్రణాళికా సప్తాహం

దేవరకొండ, సెప్టెంబరు 11

దేవరకొండ తాలూకా డెవలప్‌మెంటు కమిటీ పక్షాన శ్రీ వెంకటరామారావు తహసీల్దార్ గారి అధ్యక్షతన ప్రణాళికా సప్తాహ కార్యక్రమం 3 వ తేదీన ప్రారంభమై ఉపన్యాసాలు, బుర్రకథలు, భజనలు, నాటకాలు మున్నగు వాటితో 9 వ తేదీవరకు జరిగినవి.

చుట్టుపట్ల గ్రామాలవారు కూడా వచ్చి సభల్లో పాల్గొన్నారు. ప్రజలు ఉత్సాహముతో యీ సప్తాహము జయప్రదంగా జరిపిరి, రెండుతోకాలు గొప్ప ఊరేగింపు జరిపినారు. తాలూకా కాంగ్రెసు కమిటీవారు కూడ ముఖ్యంగా ప్రజలకు యీ ప్రణాళిక సప్తాహ సందర్భంగా ప్రణాళికోద్దేశాలను బోధించినారు.

కన్నవీ-విన్నవీ

'ముద్దసాని'

నిన్నగాక మొన్న హనుమకొండలో జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి-రామకృష్ణారావు "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ శాఖలకు ఉన్నతోద్యోగులను నిర్ణయించడానికి కేవలం భాషాతత్వ దృష్టితోనే చూచి నిర్ణయించడం జరుగుట లేదనియూ, ఉన్నతోద్యోగుల అర్హతా సామర్థ్యములనే ప్రధానంగా గణిస్తున్నామని తమ సహజ ఔదార్య భావం ఉట్టిపడుతోరణిలోనే ప్రస్తావించారు. ఈ విషయంలో శ్రీబి- రామకృష్ణారావు కున్న అభిప్రాయమే ఇతర మంత్రివుంగవుల కున్న దనడానికి వీలు లేదు. ఇటీవల శ్రీనీలం సంజీవరెడ్డి రాష్ట్రవివిధ శాఖల ఉన్నతోద్యోగులనియామకం విషయంలో ప్రస్తావిస్తూ, సాధ్యమైనంత వరకు ఆంధ్రులనే అయా శాఖాధిపతులుగా నియమించడం సమంజసమని ప్రకటించారు- ఎవడైనా ఒక ఆంధ్రుడు ఇతరత్రా ఒక పదవికి అనర్హుడని తోస్తే అతని స్థానే ఇంకో లక్ష్మీపతినో, భిక్షపతినో నియమించడం యోగ్యమని వ్యక్త పరచారు. ఆంధ్ర-హైద్రాబాదు రాష్ట్రాలలో అమోఘ వ్యక్తిత్వం గల పై ఇరువురి నాయకుల వాక్కులకు ఆచరణశీల్యా ఎంత విలువ ఉందో యీ క్రింది ఉదాహరణవల్ల రుజువు కాగలదు.

మొన్న 'ఆంధ్రపత్రిక'లో "ఆంధ్రప్రదేశ్" వివిధ శాఖాధిపతులుగా నియమించ బడుటకు కార్యదర్శులు, డైరెక్టర్లతో పాటు అడిషనల్ మరియు జాయింట్ డైరెక్టర్లు కార్యదర్శులు కూడ నియమించబడుతున్నట్లుకొన్ని పేర్లు కొన్ని ప్రకటితమైనవి- హైదరాబాదు రాష్ట్రం నుండి ఇరువురు రాష్ట్రాలకు పంపబడు ఉద్యోగులజాబితాయారైందనగా 'ఆంధ్రప్రదేశ్'' ప్రభుత్వ శాఖాధిపతులుగా ఎవరిని నియమించేది అను విషయం ఇంతవరకూ సంపూర్తిగా నిర్ణయింపబడలేదు- ఈమాసాంతంలో ఉభయ రాష్ట్రాల మంత్రుల సమావేశంలో యీ విషయంలో ఒక నిర్ణయానికి రావడం జరుగుకుందని అధికార వార్తలు ఉద్ఘోషిస్తుంటే మరోవైపు ప్రజాసమక్షాన్ముఖ్య మంత్రి ఉద్దేశంతో లేదా అయా ఉన్నతాధికారుల ఆశయాలకు దాసులై "ఆంధ్ర పత్రిక" లాంటి పత్రికలు నిరాధారమైనవార్తలకు ప్రాముఖ్యం ఇచ్చుట కొంత వింతగానే ఉంది. పై వార్త ప్రజల శక్తుల పోగొట్టి నిరాశపరచునకు ప్రముఖునిదర్శనమైనప్పటికీ అందు కొన్ని విషయాలు మాత్రం విజ్ఞులైనవుల సహజ సుభావాలకద్దిరుకాలుగాతోడ్పడతాయనుటలో సందేహం లేదు-

పైవార్త ననుసరించి వివిధశాఖలకు నియమించబడు శాఖాధిపతులు ఇద్దరిద్దరు ఉండే అట్లు చూడడం జరిగింది- అలా ఒకశాఖకు సమానాధికారాలలో నియమించబడు ఇరువురు అధికారులు తమతమ ప్రాంతీయ అనుయాయుల రక్షణల కేకారాదారులుగా ఉండడమేగాక తమతమ శాఖలలో ద్వంద్వపాలన నడపించడానికి అనువుగా ఉండేఅట్లు మంత్రి వరేణ్యులు కట్టుదిట్టాలు చేసుకున్నారా! లేకున్న అవిధంగా అవాంఛనీయమగు పద్ధతిలో జాయింటు లేదా అడిషనల్ అధికారులను నియమించుటకుగల అగత్యమేమి? ఉదాహరణకు ప్రభుత్వ సమాచారశాఖకే తీసుకొండి- "ఆంధ్రప్రదేశ్" ప్రభుత్వ సమాచారశాఖకు శ్రీ కపిలకాశీపతిని డైరెక్టరుగాను, శ్రీ గోపీచంద్‌ను అడిషనల్ డైరెక్టరుగాను పేర్కొనడం జరిగింది- సమాచారశాఖ డైరెక్టర్ పదవిని సమర్థవంతంగా నిర్వహించడానికి వీరిలో ఎవరూ సమర్థులు కారని ఇంతకు పూర్వం ఇదే శీర్షిక క్రింద వ్యక్తం చేయబడింది- అంతేగాక వీరిరువురికీ సమాచారశాఖలో ఉన్న అనుభవంచెప్పుకోదగ్గదికాదు- పోగా శ్రీకాశీపతి ఆల్ ఇండియారేడియో (ఢిల్లీ)కి చెందినవాడు- ఇతను కేరళం రాష్ట్ర ముఖ్యమంత్రిగారి కరుణా కటాక్ష వీక్షణంబుల ప్రభావంవల్ల పెంపరరీగా మార్చి 1957 వరకు "ప్రత్యేక ఆఫీసర్"గా రాజీపడడానికి సమాచార శాఖలో చొరవ చేసుకున్నారు. నాటినుండి వారదేవనిగా ముఖ్య మంత్రిగారి డప్పా కొట్టడంలో ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ప్రస్ఫుటంచేస్తూవచ్చారు. శ్రీ కాశీపతిలో గల యీ ప్రత్యేకతయే శ్రీ సంజీవరెడ్డిని ఆకర్షించిందా అని అనుమానం- ఇక పోతే శ్రీ గోపీచంద్ మూడు సంవత్సరాల పాటే సమాచార శాఖలో ఉండడానికి ప్రభుత్వంతో తమ నియామక సమయంలోనే ఒప్పందం చేసుకున్నారు. పైఇరువురు వ్యక్తులూ సమాచారశాఖకు పెంపరరీ వ్యక్తులే! అలాంటప్పుడు వీరిరువురి నీ డైరెక్టర్, అడిషనల్ డైరెక్టర్లుగా నియమించడంలో గల అంతరార్థం గ్రాహ్యం కాకుండా ఉంది. పై విషయాలను దీర్ఘంగా పరిశీలిస్తే శ్రీరామకృష్ణారావు వ్యక్తపరచిన విశాల భావాలకనుగుణంగా ప్రస్తుత హైద్రాబాదు రాష్ట్ర సమాచార డైరెక్టరే అన్ని విధాల యోగ్యుడని చెప్పవలసి ఉంది. వారు ఆంధ్రుడు కాడనీ, వారి భారీ వేతనాన్ని పేద "ఆంధ్ర ప్రదేశ్" భరించజాలదని శ్రీసంజీవరెడ్డి అంటారను కొంటి; ఐనప్పుడు పక్షపాతరహితంగా, వైయక్తిక ప్రభావాలకు అతీతంగా ఉన్న సమర్థుడను ఆంధ్రుణ్ణి మరెవరినైనా నియమించడం సమంజసం కాదా? శ్రీరంగ నీతులన్నీ చెప్పి మళ్ళీ పూరిగుడిసెల్లో దూరడం నాయకు లనిపించుకొనుచున్నవారికి శోభస్కరమేనా? ప్రజా స్వామ్యయుగంలో సమాచారశాఖ విలువను గుర్తెరిగిన బాధ్యతగల నాయకు లెవరూ పాక్షిక ప్రభావాలకు లోబడునట్టి వ్యక్తిని సమాచార శాఖాధిపతిగా నియమించడానికి సమ్మతించరని యే మా విశ్వాసం.

లేఖావళి

హైద్రాబాద్ రేడియోస్టేషన్

అయ్యా!

విస్తృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి త్వరలో రాజధానికాబోతున్న హైద్రాబాద్‌నగరంలోని రేడియో స్టేషన్‌కూడా అభివృద్ధివర చేందుకు దీనిప్రసారశక్తిని హెచ్చించేందుకు కేంద్రప్రభుత్వ బ్రాడ్ కాస్టింగ్ శాఖ ఉద్దేశిస్తున్నదని తెలుస్తున్నది. రేడియోశ్రోతలకు వాస్తవంగా ఇది సంతోషకరమైన వార్తయేను

శ్రోతలకు అందించే రేడియో కార్యక్రమములలో కించిత్తు అభివృద్ధి కన్పిస్తున్నా, పెక్కులోపాలు యథాతథంగానే ఉన్నాయని చెప్పక తప్పదు. ప్రధానంగా ముఖ్యాన్హ సమయంలోను, ఇతరవేళలందు వివిధ శీర్షికలతో ప్రసారంచేయబడే రికార్డులు పరుపగాకొన్ని రోజులు వినగానే ఎప్పుడూ అవే పాతరికార్డులు పెట్టుకుండటంవల్ల అసహ్యాన్ని కలిగిస్తున్నవి- సంగీతకార్యక్రమాలుస్థాయి గూడా పద్నాస్థాయి తదితరస్టేషన్లతో నటికూగలేదు.

ఇతరకార్యక్రమాల విషయంలో గూడా పెక్కు అస్తవ్యస్తాలు కాన్పిస్తున్నాయి- రేడియో స్టేషన్‌లోని తెలుగుసెక్షన్ నిర్వాహకులు ఒకే కూటమికి చెందినవారికి ప్రోగ్రాములఇవ్వడంలో పాక్షికత్వానికి అగ్రతాంబూలాన్ని తీసుకొన్నారు- ప్రతిసెలా ఈమిత్రబృందంవారికేవ్యాపారశక్తిలో ప్రోగ్రాములవంచడం జరుగుచున్నది- ఇట్టిరచయితలప్రజ్ఞపై లెక్కింపవచ్చును- అశ్రితపక్షపాతానికి తావివ్వక నిష్పాక్షికంగా వ్యవహరించవలసిన విధిని నిర్లక్ష్యం చేస్తున్న మూలగ్రహాలకు స్థానచలనం జరిగినదేతప్ప హైద్రాబాద్ రేడియోస్టేషన్ వ్యవహారాలు కానుపడబోవని కేంద్ర బ్రాడ్ కాస్టింగ్ శాఖవారు గమనించగలరని ఆశించవచ్చునా?

ఇట్లు

బి. వెంకటేశ్వరరావు

యస్. రంగాచారి

పి. చంద్రశేఖర్

ఆర్. రాంచెంద్రారెడ్డి

ది 11-9-56.

రోడ్డు సౌకర్యాలు

అయ్యా!

హైద్రాబాద్‌నుండి విజయవాడ వరకు రోడు పరిస్థితి రోజు రోజుకు అధ్వాన్నం మైపోతున్నది. మోటారు వర్కర్లు యజమానులు అష్టకష్టాల పాలైపోగా చివరకు ప్రాణాలుపోవడ కోల్పోవలసి వచ్చింది. మోటారు డిపార్టుమెంటునుండి ప్రభుత్వానికి ఆదాయము ఇది వరకన్న ఇప్పుడు ఎక్కువయన్న దనక తప్పదు పన్నులుగూడ పెంచుతయున్నారు. అటువంటప్పుడు మోటారురోడుబాగ్యాలు కనీసము అభివృద్ధి చేయవలసినవని జామమాత్రానికి హైద్రాబాద్‌నుండి విజయవాడకు తారు రోడ్డు మాత్రం పూర్తిచేశారు కాని రోడ్డు ప్రక్కలకు మాత్రం ఏమిచేయనందున వర్షంవల్ల రోడు సారికలుపడి పెద్ద పెద్ద బొందలు ఏర్పడుచున్నవి. మరియు చిన్న చిన్న బ్రిడ్జీలుగూడ పాతవి అలాగే ఉండటంవల్ల మూలిపోవటం జరుగుచున్నది. మొన్న నల్లగొండ హైద్రాబాదు రోడ్డు పై జరిగిన ఘటన అందరికి విదితమే. వర్షాకాలం కాదురోడ్డు పెడల్పు లేనందున, ప్రక్కకు తొలుగుటకు మోటారువాండ్లు భయపడుతూ యాంటారుఎందుకన బురదవల్లకొన్ని చోట్లలో రేగడివల్ల మోటార్లుదిగబడిపోతున్నవి. ఎంతో నష్టానికి గురికావల్సివస్తుంది. హైద్రాబాదునుండి విజయవాడ వరకు ప్రతిదినము విదైన ఒక మోటారు ఘటనకండ్ల కట్టినట్టు కన్పించుతూనేయుంది. కాన ప్రభుత్వం రైల్వే బ్రిడ్జీలను, రోడ్డు బ్రిడ్జీలను అశ్రద్ధచేయక వాటి రిపేరుపై తగు శ్రద్ధ తీసుకోవలసి వస్తుంది. ఇప్పటికే చాల అశ్రద్ధవల్ల జరిగిన ఘటన జరిగిందనక తప్పదు. కాన ప్రభుత్వం వెంటనే యీ సమస్యపై చర్యతీసుకొనవలయునని కోరుచున్నాను.

ఇట్లు విధేయుడు

ఆవుల పిచ్చయ్య

నూర్యాపేట 8-9-56

మరో రెండుబొంబులప్రయోగం

హుస్నాబాద్, సెప్టెంబర్ 10

గత ఆగస్టు 31 వ తేదీన ఇక్కడి ప్రభుత్వ ప్రకటన ననుసరించి రెండు న్యూక్లర్ బాంబుల ప్రయోగం జరిగిందని మన పాఠకులకు తెలుసు.

నేటి అధికార వార్త ననుసరించి మరో రెండు బాంబులను పరిశీలనార్థం ప్రయోగించడం జరిగిందని తెలిసింది.

క్రొత్త పన్ను

అయ్యా!

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడనున్న తరుణాన స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీగోపాలరావు ఏకోప్టె రాజధాని వాసులకు ఆక్ట్రాయి పన్ను ప్రవేశ పెట్టించినారు. ఈ పన్ను నిత్య జీవిత ఆహార పదార్థములపైన వసూలు చేయబడుచున్నది- ఇప్పటికే ఆహార ధరలు పెరిగిఉంటే దానితోడు ఇదొకటి. ప్రస్తుతం అమలులో వున్న అమ్మకం పన్ను ఆహార పదార్థములపైన రద్దుకావాలని ప్రజలు ఆందోళన పడుతుంటే మరొక పన్ను విధించటం అన్యాయం, అక్రమము. ప్రజాస్వామ్య సిద్ధాంతానికే విరుద్ధం. ఈ రోజు సామాన్య ప్రజానీకం తమ జీవితాలను కడు కడగండ్లతో జరుపుకొనుచున్నారు. నూతన రాష్ట్ర అవతరణతో అనేక మార్పులు రానున్నవి. ఈ సమయాన అనుచితమగు పన్ను అమలులో పెట్టటంతో శ్రీఎకోప్టేకు ప్రజానీకంపైగల అభిమానం ప్రస్ఫుటమౌతున్నది. ఎందుకంటే వారు మహారాష్ట్రులు, వారి రాష్ట్రానికి వెళ్ళేదరు. ఆంధ్ర రాష్ట్రములో ఆక్ట్రాయి పన్ను ఎక్కడాలేదు. పూనా, బొంబాయి ప్రాంతములలో ఈ పన్ను అమలులో వున్నదట. కాని అక్కడ పన్నురేట్లు అతి స్వల్పం కాబట్టి అధికారులు, నాయకులు తామ ప్రజా ప్రతినిధులమన్న మాట మరువక, ఆహార పదార్థముల పైన విధించిన ఆక్ట్రాయి పన్ను, అమ్మకం పన్నులను రద్దు గావించెదరని ఆశిస్తున్నాము.

ఇట్లు

ది- 10 9-56 పి. రాజేశ్వర్ రావు

సికింద్రాబాదు.

సిటీ కాలేజి విద్యార్థిసంఘ ఎన్నికలు జరిగినవి. ఈ దిగువ పేర్కొన బడిన విద్యార్థులు ఆయా పదవులకు ఎన్నుకోబడినారు.

శ్రీ నల్లపు నారాయణరెడ్డి (ఉపాధ్యక్షులు), శ్రీ మిర్జా గౌసుల్లాబేగ్ (కార్యదర్శి), శ్రీ బి. సిద్దప్ప (సహాయ కార్యదర్శి).

కాలేజీ విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం యీనెల 13 వ తేదీన సాయంకాలం 4-30 గంటలకు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డిగారిచే జరుపబడును.

సంస్కృత భాష నిలుకడ

గజాననోత్సవాల్లో ప్రసంగాలు

(మన విలేఖరి)

వరంగల్, సెప్టెంబరు 11

"కలగాపులగంగా ఉన్న నేటి భాషలలో ఒకే ఒకసంస్కృత భాష నృజనాత్మక భాషగా నిలుస్తున్నది. యంగాలు మారినా, దేశాల ఎల్లలు మారినా, రాదరికాలు మారినా, పరిపాలనా యంత్రాంగాలు మారినా సంస్కృతం స్థాయి విమర్శిం మారబోదు" అని శ్రీ కప్పగంతుల లక్ష్మీనృసింహ శాస్త్రిగారు గజాసన ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ సమావేశానికి సెషన్స్ జడ్జి శ్రీ రాములుగారు అధ్యక్షత వహించారు.

పాలకుర్తి సోమనాథుని విరచితమైన గ్రంథంపై శాస్త్రిగారు ముచ్చటిస్తూ ఇది ద్విపద కావ్యంగా రూపొందించబడిందనియు, ఆంధ్ర వాఙ్మయ వ్యాపకానికి దాని విశిష్టతకు తెలంగాణావారే అగ్రగణ్యులనీ అన్నారు. పోతన కవి రచించిన భాగవతము ఆంధ్రులందరికి శిరోధార్యము. పోతనజన్మస్థలమైన బమ్మెర, పాలకుర్తి ఇవన్నీ తెలంగాణమునకే కలవు. కేవలం శైవమత దృష్టిలో సోమనాథుని రచనలను పఠించక ఆంధ్ర భాషపై గల ప్రేమాద రాభిమానాలతో బసవ పురాణం, మొదలగునవి ఒక్కసారి చదివితే దాంలో గల సొంపు మనకు దృగ్గోచరమౌతుందని ఆయన పేర్కొన్నారు.

తర్వాత, సి. రంగాచార్యులగారు (హైద్రాబాద్) మాట్లాడుతూ సోమనాథుని రచనలతో గల వైశిష్ట్యాన్ని నిరూపించి ఈ పద్య కావ్యాలు శౌర్య గ్రంథాలుగా రూపొందడం అవసరమన్నారు.

శ్రీ మాదిరాజు రావు కోటేశ్వర రావుగారు ఈనాటివాతావరణాన్ని; గత 20 సంవత్సరాల వాతవరణాన్ని ఒక్కసారి పరికిస్తే ఈ ఉత్సవాల యొక్క విశిష్టత దృగ్గోచరమౌతుందన్నారు.

సుమారు 18 సంవత్సరాలకు పూర్వం కాసర్ల లింగశాస్త్రి మేము తదితర ప్రముఖులమంతా కలిసి గజాసన ఉత్సవాల్ని చేయాలని సంకల్పించాం. కాని ఇదిఅప్పటి ప్రభుత్వాధికారులకు చెవదను కల్గించింది. వరంగల్లు నగరం ఇటు హిందువులకు, అటు ముస్లిములకు కురుక్షేత్రంగా మారింది. తద్వారా గణపతి దేవుడు సంవత్సరంపాటునడిజూరులోనే వుండవలని వచ్చింది, అదే ఈనాడు మతాభిమాన విశాలాన్ని పదవీ భ్రష్టం చేయగలిగింది అని ఆయన అన్నారు.

స్థానిక లలితకళా సమితివారు శ్రీదుర్గేశ్వరాలయంలోను, శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల విద్యార్థి బృందం విశ్వేశ్వరాలయంలోను, శ్రీరుద్ర గాన సభవారు ఎ-కె- మిల్లు క్లబ్బులోను, శ్రీభాస్కర్లింగశాస్త్రిగారు (20 సంవత్సరాల నుండి నిర్విఘ్నంగా నడుపుచున్నారు-) రామలింగేశ్వరాలయంలోను శ్రీ విఘ్నేశ్వర నవరాత్రోత్సవాలను అతి విజయవంతంగా నడుపుతున్నారు-

హిందీ పార్టుహిందు- టైపు రైటింగు విద్యాలయము

విజయవాడ, సెప్టెం 11

హిందీ శిక్షణిలిపి- ముద్రాలేఖన తరగతులు ది. 17-9-56నుండి విజయవాడలోని ప్రచారక విద్యాలయములో ప్రారంభింపబడును. ఈ తరగతులలో చేరగోరు విద్యార్థులు దరఖాస్తు ఫారములకు, వివరములకు శ్రీ కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘము, విజయవాడ- 2 నకు వ్రాయగలరు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్

టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాదు, సెప్టెంబర్ 11

బంగారం	102- 4-0
ఆభరణపు	102-12-0
నవరసు	67- 8-0
కిలో 100 తులా	171- 0-0
వెండి	1-12-0

వాడపల్లి వ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కల్దారు రేట్లు)

హైద్రాబాద్, 11 9-1956

120 శేర్ల వల్లా ఒక్కంటికి

దొడ్డురియ్యం కొ॥		51-8-0
సంబర్లు కొ॥	53 8-0	54-0-0
సాంబర్లు కొ॥	61-0-0	63-0-0
నూకలు	42-0-0	44-0-0
వరంగల్ సాం॥ కొ॥	63 0-0	65-0-0
కందులుపెద్దవి	45-0-0	48-0-0
కందులుచిన్నవి		44-0-0
మినుములు	55-0-0	58-0-0
సెనగలు	42-0-0	43-0-0
పెల్లం	40 0-0	46-0-0
పెల్లజొన్నలు	48-0-0	53-0-0
పచ్చజొన్నలు	41-0-0	42 8-0
మిరపకాయలు	170-0-0	245-0-0
దొడ్డుమిర్చి	150-0-0	180-0-0
పసుపు	80-0-0	90-0-0
పెనర్చు	35-0-0	43-0-0
ఉల్లిగడ్డ	5-0-0	14-0-0
వంకపండు	46 8-0	60-8-0
పసుపులు	44-0-0	44-8-0
పెల్లనువ్వులు	110-0-0	120-0-0
ఇలాంతపలుకు (సం॥ 1. 8)		[illegible]-0-0
శోధనశక్కరి (సం॥ 1 8)		91-0-0
పెద్దకండివస్త్ర		63-0-0
చిన్నకండివస్త్ర		60-0-0
శనగపప్పు	53-0-0	54-0-0
పెసరపప్పు	55-0-0	60-0-0
మినుపపప్పు		86-0-0
లంకపిండి		45-0-0
ధనియాలు	75-0-0	78-12-0
పులువలు		26-4-0
యిప్పపలుకు		45-0-0

12 శేర్ల మణుము

అల్లం	5-0-0	6-8-0
దొడ్డుగడ్డ	7-0-0	9 0-0
పుల్లిగడ్డ పాతది	11-0-0	14-0-0
పల్కూనూనె		16-4-0
ఆలుగడ్డ		4-4-0

40 శేర్ల మణుము

పెయ్యి	120-0-0	140-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించిజాము. గిట్టిన సరుకులు పంప వచ్చును. తెప్పించుకోవచ్చును.

రేపే సా॥ 6-30 గం॥ గొప్ప విడుదల.
రతన్‌జ్యోతి వారి
'పేక్-ఛల్లి'
తారలు: శ్యామ, మహిపాల్, భగవాన్, మరియు ఆగ.
మినర్వా సికింద్రాబాద్. కమల్ హైద్రాబాద్.
తాజ్‌మహల్ మల్లేపల్లి.
(Trupix) శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం
గురుదత్ వారి 'సి- ఐ- డి'
దేవానంద్, షకీల్, జానీవాకర్, వహీదా రెహమాన్.
ప్యాలెస్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.
Trupix విజయాలీలీజ్.

దయచేయండి.
స్వదేశీ క్లాత్ స్టోర్స్
గౌలీగూడ, హైద్రాబాద్ (ద)
చేనేత దుస్తుల నూతనమైన గొప్ప స్టాకునకు ప్రఖ్యాతి వహించినది.
A. A.

అమ్మకమునకు
సెకండుహ్యాండు ఇంగ్లీషు కేసులు కొలది సంఖ్యయే మిగిలి యున్నవి. సెట్టు (రెండు పీసులు) రు. 5-5-0 కల్దారుమాత్రమే.
మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు
శ్రీ భవానీ భట్టాచార్య చే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెలీ హంగర్స్" అను నవల ననుసరించి తెలుగులో వ్రాయబడిన "ఆకలి" యను నవల కొలది ప్రతులు మాత్రమే యున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.
మేనేజరు
గోలకొండ పత్రిక

ప్రకటన

ది॥ 12-9-56.

భువనగిరి తాలూకా వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్ (టాకా) యొక్క సమస్త వాటాదారులకు తెలియ పరచడమేమనగా ది॥ 30-9-56 ఆదివారము పగలు (1) గంటకు భారత్ టాకీస్‌లో 1956 సం॥నకు సంబంధించిన మహాసభ జరుపబడుచున్నది. కావున తామెల్లరు పాల్గొనగలరని ఆశించుచున్నాము.

చర్చనీయాంశములు: 1. 1956 సం॥ వ్యవహారముల నివేదిక. 2. (6) గురు కార్యవర్గ సభ్యుల ఎన్నిక. 3. కార్యదర్శి, సహాయ కార్యదర్శి గార్ల ఎన్నిక. 4 సీటింగ్ ఫీసు మరియు కార్యదర్శుల గౌరవ వేతనము నిర్ణయించుట. 5. 1957 సం॥ బడ్జెటు మంజూరు చేయుట. 6. అధ్యక్షుల వారి అనుమతిపై యితర అంశములు.

హెచ్చరిక: ప్రతి సంఘ ప్రతినిధి మహాసభయందు పాల్గొనుటకు ముందు సంఘము యొక్క అనుమతి పత్రము సమర్పించ వలయును. లేనిచో పాల్గొనుటకు వీలుండదు. మరియు వ్యక్తిగత సభ్యులు దయచేసి తమ వెంట మేక్ సర్టిఫికటు తీసుకొని రాగలరు.

ఇట్లు

కార్యవర్గము వారి పక్షమున

యస్. చన్నయ్య

కార్యదర్శి.

Edited, Printed Published by N. Narotham, Reddy M.A. at the Golkonda Publications Ltd, Hyderabad